# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 11 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 254 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:11 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పోలీసులకు సంక్రాంతి కానుక

187మందికి ఎస్ఐలుగా ప్రమోషన్

హైదరాబాద్,జనవరి10(ప్రజాజ్యోతి): కానిస్టేబుల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక ప్రకటించింది. 1989, 1990 బ్యాచ్‌లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్స్‌కు ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది.

మిగతా1 2లో..

## ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించిన ఆశా కార్యకర్తలు

హైదరాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఉద్యమబాట పట్టారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తల సమస్యలపై శాసనసభలో చర్చించాలని కోరుతూ.. ఈనెల జనవరి 10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలు, చేపట్టాలని ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో

మిగతా 2లో..



# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు

కాలుష్య కారక వాహనాలకు అవుటర్ రింగ్‌రోడ్‌కు

స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు

వారు క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు

విద్యార్థులకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచాం

సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి 10 (ప్రజాజ్యోతి) : హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్యకారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు

మిగతా 2లో..

# భూభారతి చట్టం.. రైతుల చుట్టం

త్వరలో 'భూ భారతి' అమలు..!

గవర్నర్ ఆమోదంతో చట్టంలో నూతన విధానాలు

- 18 రకాల భూములకు యజమాన్య హక్కుల మార్పిడిలో సమస్యలు!!
- కోర్టుకు వెళ్లకుండా నేరుగా కలెక్టర్ కు ఫిర్యాదు చేసే అవకాశం
- తహసీల్దార్ పై ఆర్డీవోకు.. ఆర్డీవోపై కలెక్టర్ కు, కలెక్టర్ పై ల్యాండ్ ట్రిబ్యునల్ కు..
- హక్కుదారులు అప్పీలు చేసుకునే వీలు
- పాత చట్టం ప్రకారంమే క్రిమినల్, శాఖ పరమైన చర్యలు

నూతన చట్టం ద్వారా కలెక్టర్ కు పాస్ పుస్తకాల రద్దు బాధ్యత

రాష్ట్రంలో భూ భారతి చట్టం అమలులోకి రానుంది. ఈ చట్టానికి గవర్నర్ గురువారం ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ధరణి రద్దు చేసి భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకు వస్తుంది. నూతన చట్టాన్ని అమలు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో కొత్త విధానంలో ఏ అంశాలు ఏలా ఉన్నాయో తెలుసుకుందాం. ధరణి పోర్టల్ పేరును భూ భారతిగా మార్చారు. వారసత్వ బదిలీ మినహా అన్ని లావాదేవీల్లో ఏకకాల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సేవలు కొనసాగనున్నాయి. మ్యుటేషన్ పై అభ్యంతరాలను సైతం సేకరించేల అప్పీలకు అవకాశం ఇచ్చారు.



నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

### పట్టా భూముల సమస్యలు...

భూ భారతి పోర్టల్ లో భూముల లావాదేవిలకు అనుమతి ఇస్తారు. సాగులో ఉండి హక్కులకు రాని వాటికి హక్కులు కల్పిస్తారు. ఆర్వోఆర్ 1971 కింద పాసుస్తకాలు ఉన్నవారికి కొత్త చట్టంలోని హక్కులు కల్పిస్తారు. ఖాతాలో తేడాలు, సర్వే నంబర్ లో తప్పులు, రికార్డుల్లో భిన్నంగా సాగు వేరే చోట ఉండడం, తదితర సమస్య ఉన్నప్పటికి అసలు సాగుదారుల పేరు మీద హక్కులు కల్పిస్తారు.

### పార్ట్ బి వివాదాలు...

హద్దులు, సమస్యలు, సర్వేలో లోపాలు, చిన్నచిన్న వివాదాలు, మ్యుటేషన్ ఫిర్యాదులు వంటివి అధికారులు విచారణ చేపడుతారు. దీనికి కోసం మూడు రకాల పరిష్కార మార్గాలను కల్పించారు. సులభతరంగా ఉన్న సమస్యలను తహసీల్దార్ స్థాయిలో మధ్యస్తంగా ఉన్న సమస్యలను ఆర్డీవో స్థాయిలో, తీవ్రస్థాయిలో ఉన్న సమస్యలను కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా సెక్షన్లు ఏర్పాటు చేశారు. సుమారు 23 రకాల భూ యజమాన్యాలకు

మిగతా 6లో..

# అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్లు

26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా

- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్,జనవరి10(ప్రజాజ్యోతి): ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో

మిగతా 2లో..

## ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు

ప్రత్యేకంగా స్టడీసర్కిల్, మౌలిక సదుపాయాల కల్పన

ఆదివాసీల మాతృభాషలో విద్యకు అధ్యయనం

ఆదివాసీలపై ఉద్యమ కేసులు తొలగించేందుకు చర్యలు

ఆదివాసీ సంఘాల నేతలో సమావేశంలో సిఎం నిర్ణయం

హైదరాబాద్,జనవరి10(ప్రజాజ్యోతి): ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఆదివాసీల మాతృభాషలో

మిగతా 2లో..

## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

తెలంగాణకు రూ.3,637, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు

న్యూఢిల్లీ,జనవరి10(ప్రజాజ్యోతి): దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ. 1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ. 3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.



## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

ఫార్ములా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు

700 కోట్లు ఎక్కడ లాభాలు వచ్చాయో కేటీఆర్ చెప్పగలడా?

కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

కరీంనగర్,జనవరి10(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా

మిగతా 12లో..

# మరుభూమిలా లాస్‌ఏంజిల్స్

- కాలి బూడిదైన పదివేల ఆవాసాలు
- సందెట్లో సడేమియాలా లూటర్లు 20మంది అరెస్ట్
- అగ్నికి ఆహుతైన అతిపెద్ద బన్నీ మ్యూజియం



లాస్ ఏంజిల్స్,జనవరి10(ప్రజాజ్యోతి): ఒకప్పుడు సంపదతో తులతూగిన లాస్ ఏంజెలెస్ నగరం నేడు మరుభూమిని తలపిస్తోంది. అక్కడ ధనవంతులు, హాలీవుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. తాజాగా అక్కడి షరీఫ్ డిపార్ట్‌మెంట్ 20మంది లూటర్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. ఎవరైనా వదిలేసిన ఆస్తుల జోలికివస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సంక్షోభ సమయంలో ప్రజలను దోచుకునేవారు సిగ్గుపడాలని కౌంటీ సూపర్‌వైజర్ కాథరిన్ బెర్జర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. అందుకే షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతాన్ని కార్చిచ్చు పూర్తిగా దగ్ధం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్దదైన బన్నీ మ్యూజియం ఈ కార్చిచ్చులో పూర్తిగా దగ్ధమైంది. ఇక్కడే అతిపెద్ద బన్నీ కలెక్షన్ ఉన్నట్లు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గతంలో స్థానం సంపాదించింది. దాదాపు 46,000 కుందేళ్ల రూపంలో ఉన్న వస్తువులు మంటల్లో కాలిపోయాయి. ఈ విషయాన్ని ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా

మిగతా 2లో..

## నేటి నుంచి సంక్రాంతి సెలవులు

మళ్లీ 18న తెరుచుకోనున్న బడి తలుపులు

హైదరాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి): తెలంగాణలో సంక్రాంతి పండుగ హడావుడి మొదలైంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఎందుకంటే రేపట్నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కాబట్టి. స్కూల్ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పాఠశాలలకు వెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి

మిగతా 12లో..

## సూర్యాపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఒడిషాకు చెందిన ఐదురుగు దుర్మరణం

సూర్యాపేట,జనవరి10(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒడిశాలోని రాయగడ ప్రాంతానికి చెందిన ఐదుగురు మృతిచెందారు. ఆగి ఉన్న లారీని ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనాస్థలంలోనే నలుగురు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ

మిగతా 12లో..

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం

వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం

యాదాద్రి, భద్రాద్రి, ధర్మపురిల్లో ఉత్తర ద్వారదర్శనం

హైదరాబాద్,జనవరి10(ప్రజాజ్యోతి): వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి నుంచి పలు

మిగతా 12లో..



# సంపాదకీయం

## గగ్గోలు పెడితే.. అబద్ధాలు నిజాలు కావు !

తప్పు చేయలేదు..కానీ వేలకోట్ల ఆస్తులు మాత్రం సమకూరాయి. భూములన్నీ హాంఫట్ అయ్యాయి. ధరణి పేరుతో పేదలను జలగల్లా పీల్చారు. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేశారు. సిరిసిల్లలో 2500 ఎకరాల ప్రభుత్వ భూమి అనుయాయులకు అప్పనంగా కట్టబెట్టారు. ఇదంతా యువరాజా వారు కెటిఆర్ అవినీతిపై పుంఖానుపుంఖాలుగా వస్తున్న ఆరోపణలు. చెల్లెలు కవితమ్మ కూడా అవినీతి చేయలేదు. కానీ లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుని జెయిల్‌కు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. చూస్తుండగానే కాళ్లకుచెప్పులు లేని వారు కోట్లకు పడగలెత్తారు. తెలంగాణలో వీరి కుటుంబం కోట్లకు పడగలెత్తింది. దీనికి సమాధానం లేదు. ఇప్పుడు ఫార్ములా–ఇ రేస్ కేసు మలుపుల మీద మలుపులు తిరుగుతూ పవర్‌ఫుల్ యాక్షన్ మూవీని తలపిస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్‌పై ఫార్ములా–ఈ రేస్ కేసు రచ్చ రేపుతోంది. ఫార్ములా–ఈ రేస్ కేసులో పైసావంతు కూడా అవినీతి జరగేలదని కెటిఆర్ వాదిస్తున్నారు. 55 కోట్లు మాత్రం ఇచ్చేశానంటున్నాడు. ఓ మంత్రిగా, ఎవరి అనుమతి లేకుండా ఇంత పెద్దమొత్తంలో డబ్బులు ఎందుకు దాటవేశారన్నదానికి సమాధానం చెప్పడం లేదు. అవినీతి జరరగలేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని, వెయ్యి కేసులు పెట్టినా భయపడేది లేదన్న వాదనతో కెటిఆర్ అబద్దాన్ని నిజం చేయాలని చూస్తున్నారు. ఇక్కడ అనుమతులు లేకుండా మంత్రిగా ఇంత డబ్బును విదేశాలకు ఎలా తరలించారన్న దానిపైనే కేసు పెట్టారు. కానీ దీనికి కెటిఆర్ ఇప్పటికీ సూటిగా సమాధానం చెప్పడం లేదు. సుప్రీంకోర్టు దాకా వెళ్లి క్వాష్ పిటిషన్లు మాత్రం వేస్తున్నారు. అబద్దాలు ఆడేవారికి అరుపులు ఎక్కువ అన్నట్లుగా ఉచ్చనీచాలు మరచి ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తున్నారు. కాళేశ్వరం అవినీతి అబద్ధమా..ధరణి అక్రమాలు అబద్ధమా...సిరిసిల్ల భూముల పందేరం అబద్ధమా...ఫార్ములా కేసులో 55 కోట్లు దాటించింది అబద్ధమా.. అన్నది మాత్రం చెప్పడం లేదు. నోరుంది కదాని, రాయడానికి, వినడానికి కొందరు ఉన్నారు కదాని పదేళ్ల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు నానాయాగీ చేస్తున్నారు. ఎసిబి విచారణను తప్పుపడుతున్నారు.ఇక్కడ గమనించాల్సిందేమంటే..అరెస్టును నిలుపుదల చేయాలన్న కేటీఆర్ అప్పీల్ కూడా తిరస్కరణకు గురైంది. ఈ క్రమంలో కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలని ఈడీ అధికారులు నోటీసుల్లో తెలిపారు. నాపై అక్రమ కేసు పెట్టారని, ఇది రాజకీయ ప్రేరేపిత లొట్టపీసు కేసు అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కేసులో అసలు పసలేదని భావిస్తే...హైకోర్టు క్వాష్ పిటిషన్ ఎందుకు కొట్టేసినట్లు..కెటిఆర్ సమాధానం చెప్పాలి. ఎసిబి విచారణ చేయవచ్చని కూడా చెప్పింది. అవినీతిపరులకు అంతా అవినీతే కనిపిస్తుందని ఆరోపించి నంత మాత్రాన కెటిఆర్ అవినీతి వ్యవహారం నుంచి తప్పించుకోలేరని గుర్తించాలి. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమకేసు పెట్టారని ఆరోపిస్తున్న కెటిఆర్...అదే అధికారం అడ్డం పెట్టుకుని పదేళ్ల పాటు విచ్చలవిడిగా చేసిన అక్రమాలపై ఎందుకు సమాధానం చెప్పడం లేదు.నేనెలాంటి తప్పు చేయలేదని, నాకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది... సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తా... జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో చర్చకు సిద్ధం...ఏసీబీ, ఈడీ విచారణకు కూడా హాజరవుతా ..అంటున్న కెటిఆర్ పదేపదే కోర్టు మెట్లు ఎక్కాలని ఎందుకు చూస్తున్నారో చెప్పాలి. ప్రపంచంలో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు తేవాలని ఫార్ములా ఈ–కార్ రేస్‌ను నిర్వహించామని, దాని నిర్వహణకు సంబంధించిన విధానపరమైన నిర్ణయాలకు మంత్రి హోదాలో సంతకాలు చేశానని ఏసీబీ అధికారుల ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చినట్టు సమాచారం. అయితే ఆర్థిక అనుమతులు లేకుండా ఎందుకు డబ్బును దాటించారన్న దానికి సూటిగా సమాధానం చెప్పడం లేదు. డొకతిరుగుడు మాటలు మానేసి డబ్బులు ఎందుకు దాటించారో చెప్పాలి. కానీ దీనికి సమాధానం లేదు. ఈ ఫార్ములా ఆగిపోవడంతో హైదరాబాద్ బ్రాండ్ దెబ్బతిన్నదని గగ్గోలు పెడితే చెవిలో ఎవరూ పూలు పెట్టుకోలేదని గుర్తించాలి. ముఖ్యంగా క్యాబినెట్ ఆమోదం లేకుండా డబ్బులు ఎలా బదిలీ చేశారనే అంశం గురించి ప్రశ్నిస్తుంటే..ఇంతవరకు కెటిఆర్ లేదా ఆయన అనుచర గణం సమాధానం ఇవ్వండ లేదు. ఈ ఒక్క కేసే కాదు వంద కేసులు పెట్టినా పోరాటం ఆపబోమని, ప్రతినిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటామని అహంకార పూరిత ప్రకటనలు చేసినంత మాత్రాన అవినీతి కేసులు ఆగిపోవు. నేను ఎలాంటి తప్పు చేయలేదు.. ఎవరికీ తలవంచేది లేదు అని ప్రజలు ఎంతోకాలం మభ్య పెట్టలేమని కెటిఆర్ గుర్తిస్తే మంచిది. ఫార్ములా ఈ రేస్‌లో ముఖ్యమంత్రి డైరెక్షన్‌లోనే ఏసీబీ విచారణ చేపట్టిందని వాదించడం ద్వారా కెటిఆర్ తన పార్టీ వాళ్లకు నమ్మకం కలిగించవచ్చు..కానీ ప్రజలకు, ఎసిబికి నమ్మకం కలిగించలేరు. ఏసీబీ కేసులో పసలేదనే విషయం కేసు పెట్టినవారికి కూడా తెలుసంటూ ఇంకా బుకాయింపులు ఎందుకో కెటిఆర్ గారు చెప్పాలి. పస ఉందా లేదా అన్నది వారు విచారణలో తేలుస్తారు. అప్పటి వరకు కొంచెం ఓపిక పట్టాలి. అవినీతి కేసులు ఒక్కొక్కటి బుసకొడుతూ బయటకు వస్తుంటాయి. సీనియర్ ఐఏఎస్ అర్వింద్‌కుమార్‌తోపాటు, హెచ్‌ఎండీఏ కమిషనర్ దానకిశోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా కేటీఆర్‌ను ఎసిబి ప్రశ్నిస్తోంది. రేసు రద్దు వల్ల జరిగిన నష్టానికి ముఖ్యమంత్రి పైన కూడా కేసు నమోదు చేయాలనే వితండవాదన కూడా కెటిఆర్ తెరపైకి తెచ్చారు. రేసుల వల్ల ఇమేజ్ పెరిగితే గుర్రాలు, పత్తాల రేసులు కూడా పెట్టుకోవచ్చు. ఇక రేసులతో ఏమైనా చేయవచ్చనే మూర్ఖవాదన నుంచి కెటిఆర్ బయటపడితే మంచిది. అవినీతి ఎవరు చేసినా శిక్షార్హులే. అందుకు కెటిఆర్ కాదు..మరెవరూ అతీతం కాదని గుర్తించాలి.

# మరుభూమిలా లాస్‌ఏంజిల్స్

మొదటిపేజీ తరువాయి..

చెబుతున్నాయి. ఇక ఆల్టడెనా ప్రాంతంలో నేడు 83 సంవత్సరాల వృద్ధుడు ఈ కార్చిచ్చులో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మొత్తం 9,000 నిర్మాణాలు కాలిబూడిదయ్యాయి. ఒక్క పాలిసాడ్స్‌లోనే 5,300 నిర్మాణాలు దగ్ధమయ్యాయి. ఉడ్‌లాండ్ హిల్స్‌లో ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కెన్నిత్ కార్చిచ్చును అంటించినట్లు అనుమానించడంతో భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకొన్నాయి. పాలిసాడ్స్‌లో దాదాపు 20 వేల ఎకరాలు, ఈటొన్స్ ÷ర్ 13,600 ఎకరాలు, కెన్నెత్స్ ÷ర్, 791 ఎకరాలు, సన్‌సెట్స్ ÷ర్ 60 ఎకరాలు, హురస్ట్స్ ÷ర్ 855 ఎకరాలను దహించేశాయి. ఇప్పటికే 1.80 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలిఫోర్నియా చరిత్రలోనే అత్యంత భారీ నష్టం చేసిన కార్చిచ్చు ఇదే. ఇప్పటివరకు అక్యూవెదర్ అంచనాల ప్రకారం నష్టం 150 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 12లక్షల కోట్లు)గా ఉంటుందని అంచనా వేసింది. కేవలం 24 గంటల్లోనే ఈ అంచనాలు మూడింతలు పెరగడం గమనార్హం. అమెరికాలోనే అత్యంత ఖరీదైన గృహాలు ఇక్కడ ఉండటమే ఇందుకు కారణమని ఆ సంస్థ ప్రధాన వాతావరణ శాస్త్రవేత్త జోనాథన్ పోర్టర్ తెలిపారు. తీవ్రమైన పెనుగాలుల కారణంగా మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. అమెరికా బీమా రంగం కూడా ఈ కార్చిచ్చు దెబ్బకు కదేలయ్యే పరిస్థితి నెలకొంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం 20 బిలియన్ డాలర్ల వరకు బీమా సంస్థలకు నష్టం రావచ్చని పేర్కొంది.



కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమా సంస్థ స్టేట్ ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది. ఆర్థిక వైఫల్యాలను నుంచి కాపాడుకోవడానికే ఇలా చేసినట్లు పేర్కొంది. తాజాగా ఇప్పుడు అదే ప్రాంతంలో కార్చిచ్చు దాదాపు 5,600 ఇళ్లను కాల్చేసింది. గత మూడేళ్లలో చాలా బీమా సంస్థలు ఈ ప్రాంతాల్లో కవరేజీని తగ్గించేశాయి. మరోవైపు దక్షిణ కాలిఫోర్నియాలో కార్చిచ్చు బాధిత ప్రాంతాల్లో ఆరు నెలల పాటు ప్రభుత్వం ఖర్చులు భరిస్తుందని అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. శిథిలాల తొలగింపు వంటి చర్యల్లో సాయం చేస్తామన్నారు. ఓ పక్క వేల మంది అగ్నిమాపక సిబ్బంది అక్కడ మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నా.. గాలుల కారణంగా వ్యాప్తి తీవ్రంగానే ఉంటోంది. తరచూ తక్కువ వాటర్‌ప్రెజర్ కారణంగా నీటిని చిమ్మడంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఫైర్ హైడ్రాంట్స్‌లో కూడా నీరు వెంటనే ఖాళీ అవుతుండటం ఇక్కడి సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచింది.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్



సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవారంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

# అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్లు

మొదటిపేజీ తరువాయి..

సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప



ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి.

వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు



కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ. 22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## రాజకీయాల్లో డబ్బుల ప్రమేయం ఎల్లవేళలా పనిచేయదు

### నిఖిల్ కామత్ ప్రశ్నలకు మోడీ సందేశాత్మక సమాధానం

న్యూఢిల్లీ,జనవరి10(ప్రజాజ్యోతి): పాలనా వ్యవహారాల్లో నిత్యం తలమునకలై ఉండే ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో అతిథిగా విచ్చేశారు. ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన పూర్తి వీడియోను తాజాగా విడుదల చేశారు. ఇందులో నిఖిల్ అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెబుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రాజకీయాల్లోకి రావాలంటే భారీగా డబ్బులు అవసరమా? అని అడగ్గా.. మోదీ తాను చిన్నతనంలో స్వయంగా చూసి తెలుసుకున్న ఓ విషయాన్ని చెప్పారు. డబ్బులే ఎల్లవేళలా ప్రభావితంచేయవని అన్నారు. ప్రజలు కూడా మంచి వ్యక్తి కోసం అన్వేషిస్తుంటారని అన్నారు. రాజకీయాల్లోకి వస్తారా అని యువతను అడిగితే అందుకు చాలా డబ్బులు ఉండాలి అని అంటున్నారు. సాధారణంగా ఇండస్ట్రీలో మేం స్టార్టప్ పెట్టాలంటే మా స్నేహితులనో, కుటుంబసభ్యులనో డబ్బులు అడుగుతాం. మరి రాజకీయాల్లో ఎలా?' అని నిఖిల్ కామత్ ప్రధానిని అడిగారు. ప్రధాని బదులిస్తూ.. 'మా ఊర్లో ఓ డాక్టర్ ఉండేవారు. ఆయన మంచి కంటి వైద్య నిపుణుడు. తన దగ్గరకు వచ్చే వారిని ఎంతో ప్రేమగా, జాగ్రత్తగా చూసుకునేవారు. మంచి వక్త కూడా. ఓసారి ఆయన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నారు.



అప్పుడు నేను బాలసేనలో పనిచేస్తున్నా. ఆ వైద్యుడి వద్ద డబ్బులు లేకపోవడంతో తనకు తెలిసిన వారందరి దగ్గరకు వెళ్లి రూపాయి రూపాయి విరాళం తీసుకున్నారు. ఆ డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేశారు. కేవలం రూ. 250 మాత్రమే ఖర్చు చేశారు. అయినప్పటికీ ఎన్నికల్లో విజయం సాధించారు' అని మోదీ నాటి సంఘటనను వివరించారు. 'ఈ సమాజం వాస్తవాలను అంగీకరించదు అనేది నిజం కాదు. మనకు ఓపిక, అంకితభావం ఉండాలి. ఓట్ల కోసం ఏదైనా చేస్తామనుకునే కాంట్రాక్ట్ విధానాన్ని వదులు కోవాలి. అలాంటి వైఖరితో మీరు విజయం సాధించలేరు. ఈ ప్రజాస్వామ్య సమాజంలో ఓటరు కూడా ఓ రాజకీయ నాయకుడే. ఓటు వేసేటప్పుడు వారు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు' అని మోదీ వ్యాఖ్యానించారు.

## పోలీసులకు సంక్రాంతి కానుక

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ రీజియన్లోని 187 ఎఎస్‌లకు ఎస్ఐ గా ప్రమోషన్ కల్పించింది. ఈ మేరకు డిజిపి జితేందర్‌ఆదేశాలతో ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేసిన రోజునే ప్రమోషన్స్ ఇవ్వడంతో సిబ్బందిలో ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పోలీస్ డిపార్ట్ మెంట్ ను పెద్దగా పట్టించుకోలేదు. కానిస్టేబుళ్ల ప్రమోషన్స్ ను నిర్లక్ష్యం చేసింది. కోర్టుల్లో కేసులున్నాయంటూ ప్రమోషన్లు ఆపేసింది. ఇతర డిపార్టమెంట్లలో తమతో పాటు జాయిన్ వారు పెద్ద పొజిషన్‌లో ఉండగా.. తాము మాత్రం ఎక్కడికక్కడే మిగిలిపోవాల్సివచ్చిందని కానిస్టేబుల్స్ బాధ పడేవారు. ఈ క్రమంలో 187 మందికి ప్రమోషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

## ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించిన ఆశా కార్యకర్తలు

మొదటిపేజీ తరువాయి..

పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. ఆశాల పట్ల ప్రభుత్వ వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. అలాగే వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఇంటిని ముట్టడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. దీంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగభద్రత కోసం పదిహేడేళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. జాబ్‌చార్ట్ లేకుండా నిర్ణీత పనే కాకుండా సర్వేలకు, ఇతర పనులకు వినియోగిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు

మొదటిపేజీ తరువాయి..

విద్యను అందించే అంశాన్ని అధ్యయనం చేయండని అధికారులకు తెలిపారు. ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆదివాసీ సమస్యలను ఆదివాసీ సంఘాల నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్డు రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించారు. అంతేకాకుండా.. ఐటీడీఏలను బలోపేతం చేయాలని ఆదీవాసీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా.. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మొట్టమొదటి సభ ఇంద్రవెల్లిలోనే పెట్టామని అన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని చర్చించుకున్నామని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పూర్తి చేసుకున్నాం.. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా..



ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించి పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్‌ను క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండని చెప్పారు. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి రిపోర్టు అందించాలి.. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి రిపోర్ట్ అందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి.. స్పెషల్ డ్రైవ్ గా తీసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ శాంతికుమారి, మంత్రి సీతక్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజలకు వారధిగా నిలవాలి

### జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు

నాగర్ కర్నూల్ జనవరి 10( ప్రజా జ్యోతి ప్రతినిధి)

పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రజా జ్యోతి దినపత్రిక 2025 క్యాలెండర్ ను శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రం హెూలే షాలెం చర్చి ఆవరణలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పత్రికలు



సమాజానికి తెలియజేయడం అందరికి అందుబాటులోకి వచ్చి పాఠకుల మన్ననలను పొందిందని, ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రత్యేక ఎడిషన్లు, బ్రేకింగ్ న్యూస్ ల ద్వారా వార్తలు పంపుతూ ప్రజలకు,అధికారులకు కేంద్ర బిందువుగా పనిచేస్తుందని కొనియాడారు. పత్రికలు ప్రజలకు ఉపయోగకరమైన వార్తలు అందించే విధంగా ఉండాలని వారు అన్నారు.

ప్రజా సమస్యలు వెలికితీయడంలో పత్రికా రంగంలో ముందుంటూ , ఎప్పటి వార్తలను వెనువెంటనే అందించడంలో ప్రజా జ్యోతి పత్రిక ముందుంటుందని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా స్టాపర్ జర్నలిస్ట్ సయ్యద్ షఫీ యుద్దీన్,మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, తదితరులు ఉన్నారు

# సమాజ సేవకుడికి ప్రతిష్టాత్మక పురస్కారం

### -డాక్టరేట్ అందుకున్న తెప్ప శ్రీనివాస్

### -నా జీవితం ప్రజాసేవకే అంకితం

నాగర్ కర్నూల్, జనవరి 10 ప్రజా జ్యోతి

లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ లయన్ తెప్ప శ్రీనివాస్ ను "సేవా ఫౌండేషన్" మరియు "లయన్స్ క్లబ్" ద్వారా చేసిన సమాజసేవలకు గుర్తింపుగా శుక్రవారం చెన్నై పట్టణంలో "గ్లోబల్




హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో "రాజా అన్నమలై మండ్రం" లో గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు.విద్యా,వైద్యా, సామాజిక రంగాలలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకుగాను లయన్ తెప్ప శ్రీనివాస్ డాక్టరేట్ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా లయన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనార్థులను,అభాగ్యులను ఆదుకోవడం కంటే గొప్ప సేవ,ఆనందం మరొకటి లేదని సంపాదనలో కొంత మొత్తాన్ని అభాగ్యుల కొరకు కేటాయించాలని,మానవసేవయే మాధవసేవ అని మనం జీవించాలి,ఆ జీవితం చుట్టూ ఉన్న సమాజానికి మేలు చేసేలా ఉండాలని,మనకు చేతనైనంతలో పదిమందికి సహాయం చేయాలని అన్నారు.డాక్టరేట్ అవార్డు సమాజ సేవ చేసేందుకు మరింత బాధ్యతను పెంచిందని,నా జీవితం మొత్తం సమాజసేవకే అంకితం చేస్తానన్నారు.డాక్టరేట్ అందుకున్న తెప్ప శ్రీనివాస్ ను పాలెం గ్రామ ప్రజలు,లైన్స్ క్లబ్ సభ్యులు, మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# 26 నుంచి ప్రభుత్వ పథకాల అమలు

### కలెక్టర్ల సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 10, (ప్రజాజ్యోతి)

ఈ నెల 26న రిపబ్లిక్ డే సంద ర్భంగా ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన పథకాలను అమ లు పరచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సచివాలయం లో ఏర్పాటు చేసిన కలెక్టర్ల సమా వేశం లో ఆదిలాబాద్ జిల్లా క లెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పేరు మేనిఫెస్టోలో పేర్కొన్న 6 గ్యారంటీలలో భా గంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు,లబ్దిదారుల జాబితా ల తయారీ పై ప్రత్యేక సమావే శం నిర్వహించారు. ఈ సమా వేశంలో జనవరి 26 న రిపబ్లిక్ డే నుంచి రైతు భరోసా, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకాల ను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆయా జిల్లాలలో కలెక్టర్లు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి కోరారు.



# వైభవంగా శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

### ఉత్తర ద్వారంలో శ్రీమహావిష్ణుమూర్తి భక్తులకు దర్శనం

### వైకుంఠ ఏకాదశి శోభను సంతరించుకున్న మఖ్తల్ పట్టణం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 10 (ప్రజా జ్యోతి):

శ్రీ శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న శ్రీ మహావిష్ణువును దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామునుంచే పెద్ద ఎత్తున పోటెత్తారు.



జనార్ధన స్వామి వారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ మహా విష్ణుమూర్తి అవతారంలో ఉత్తరం ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ ఎంతో విశిష్టత కలిగిన అతి పురాతనమైన దీంతో మఖ్తల్ పట్టణంలో అత్యంత వైభవంగా వైకుంఠ ఏకాదశి శోభ సంతరించుకుంది. ఇవాళ విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తరం వైపున ఉన్న ద్వారంలో భక్తులచే జనార్ధన స్వామిగా పిలవబడే అత్యంత సుందరమైన శంకు చక్రాలు గదా ధరించిన శ్రీ మహా విష్ణుమూర్తికి ఆలయ అర్చకులు కౌశిక్, సిద్దయ్య తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేసి



మహా మంగళారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం 6 గంటలకు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనాన్ని కల్పించారు.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎంతో పవిత్రమైన శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న శ్రీ విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి పోటెత్తడంతో చక్కటి వాతావరణం నెలకొంది. శ్రీమహావిష్ణువుకు మార్గశిర మాసం ప్రీతికరం. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చేది ధనుర్మాస శుద్ధ ఏకాదశి.. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి దర్శనానికి ముక్కోటి దేవతలు వైకుంఠానికి రానున్నందున ఈ ఏకాదశికి 'ముక్కోటి ఏకాదశి' అని పేరు. ఇవాళ మహా విష్ణువును అర్చిస్తే మూడుకోట్ల ఏకాదశుల పుణ్యమని ప్రతీతి. ముక్కోటి ఏకాదశి రోజు వైకుంఠ ద్వారాలు తెరుచుకొని ఉంటాయని భక్తుల విశ్వాసం, మఖ్తల్ పట్టణంలో ఇంతటి పవిత్రమైన ఆలయం కలదని స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులు ఆశ్చర్యపోయారు. 500 ఏళ్ల కు పైగా కాకతీయల కాలం నాటి ఈ ఆలయం శిథిలావస్థకు చేరడంతో గత ఐదు సంవత్సరాల నుండి ఆ ప్రాంత వాసులు కొందరి సహాయంతో ఆలయాన్ని పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయడంతో ఈరోజు ఎంతో విశిష్టతగల శ్రీ శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర దారం కలదని అందులో గదా శంకు చక్రాలు ధరించిన శ్రీమహావిష్ణుమూర్తి స్వామి వారు కొలువై ఉన్నారని తెలియడంతో భక్తులు భక్తి పరవశంతో పులకించిపోయారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా తమ వంతు సహాయంగా ఆలయ అభివృద్ధికి కృషి చేసేందుకు తమ వంతు సహాయం చేసేందుకు ముందుకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ యశోదబాయి... తర్నికల్ తాండలో విజయవంతంగా ముగిసిన వైద్య శిబిరం...

కల్వకుర్తి జనవరి10( ప్రజా జ్యోతి):

ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మహిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ యశోదబాయి పేర్కొన్నారు.శుక్రవారం కల్వకుర్తి మండలంలోని తర్నికల్ తాండలో మహిత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి తరుపున డాక్టర్ యశోద బాయి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ యశోదబాయి మాట్లాడుతూ మారుమూల గ్రామీణ పల్లె ప్రాంత ప్రజలకు మహిత ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరంలో దాదాపుగా 252 మందికి వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సురేష్, ఆసుపత్రి మేనేజ్మెంట్ షేక్



ఏజాస్,కిరణ్,సిబ్బంది,ప్రేమ్, అజహర్,శివ,నరేష్,కర్ణాకర్, సాయి,హరి,తులసిరామ్, సాయికృష్ణ,నాను,గీత,మేరీ, దామిని,గ్రామ మాజీ సర్పంచ్లు సోమ్లనాయక్,ఆర్ రాజు,మాజీ వార్డు సభ్యులు గుండియా నాయక్,లక్ష్మణ్ నాయక్,సక్రు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు

ప్రజా జ్యోతి/జనవరి 10/1/2025 శుక్రవారం

కృష్ణ మండల పరిధిలోని రైతు దినోత్సవం వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జ్ఞాన సంగమ ప్రైవేటు హై స్కూల్ లో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధికారులు పాల్గొని ప్రసంగించారు, విద్యార్థులు ముత్యాల ద్వారా రైతుల పడుతున్న కష్టాన్ని కళ్ళకు పెట్టినట్లుగా వివిధ ప్రదర్శనాలు ఉపన్యాసాల ద్వారా వివరించారు, తదనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పార్టీ కొంతమంది ఆదర్శ రైతులను సన్మానించారు,



ఈ సందర్భంగా మండల అధికారులు నాయకులు మాట్లాడుతూ ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా తమ రక్తాన్ని చెమటగా మార్చి అందరి ఆకలి తీర్చడం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ, దేశానికి వెన్నుముక అయిన రైతులకు సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. విద్యార్థినీవిద్యార్థులకు రైతుల పట్ల గౌరవం పెరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషమని తెలిపారు. కార్యక్రమంలో మండల ఏవో సుదర్శన్ గౌడ్, ఎంఈఓ నిజాముద్దీన్, ఎస్సై నవీన్, ఎంపీవో విజయలక్ష్మి, నాయకులు అంజనమ్మ పాటిల్, ఈశ్వర్ గౌడ్, నల్లె నర్సప్ప, నీలికంఠ్రావ్, మహదేవ్, మారెప్ప, వాకిటి భీమశంకర్, మ్యకల్ భీమ్, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు కల్వకుర్తి జూనియర్ కళాశాల విద్యార్థిని..

కల్వకుర్తి జనవరి10( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ సెకండియర్ విద్యార్థిని దేరంగుల



ఆరాధ్య జాతీయ స్థాయిలో జరిగే బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయింది. కల్వకుర్తి పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు దేరంగుల చంద్రమౌళి కూతురు ఆరాధ్య తల్లిదండ్రులు అధ్యాపకుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక కావడం పట్ల శుక్రవారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ రాంరెడ్డి,బాల్ బ్యాడ్మింటన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కుడుముల కిషోర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాంరెడ్డి మాట్లాడుతూ ఆరాధ్య తన తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు , మానసిక ఉల్లాసం పొందడానికి ఆటలు ఎంతో అవసరమని అన్నారు.ఈనెల జనవరి17,18 తేదీల్లో మహారాష్ట్రలోని నాగ్ పూర్ నగరంలో జరిగే బ్యాడ్మింటన్ పోటీల్లో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడు కుడుముల కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా నుంచి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో రాణించే విద్యార్థులకు ఎల్లవేళలా తాము అండగా ఉంటామని అన్నారు.జాతీయ స్థాయి పోటీలకు ఆరాధ్యను ఎంపిక చేసిన రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వేనయ్య,అధ్యాపకులు సదానందంగౌడ్,రమాకాంత్ మల్లేష్,రాజేష్,భీమేష్, లక్ష్మీకాంత్ సాగర్,జుబేర్, బాలరాజ్,పరశురాం,లక్ష్మయ్య,నర్సింహులు,అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి10:

సిఎం తో పాటు సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు..లబ్దిదారుల జాబితా ల తయారీ పై కొనసాగుతున్న చర్చ.జనవరి 26 న రిపబ్లిక్ డే నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని నిర్ణయం.ఈ నాలుగు పథకాల అమలుపై



రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభ ల నిర్వహణ, మున్సిపాలిటీ ల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని కలెక్టర్ల కు ఆదేశాలు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలి

### ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచే ఆలోచన మానుకోవాలి

నాగర్ కర్నూల్ జనవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ లను తక్షణమే అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం

ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో ఐదు హామీలను ఇవ్వడం జరిగింది ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామని నిరుద్యోగ భృతి 4000 అందిస్తామని అన్నారు ఇప్పటివరకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు అని వారు గుర్తు చేశారు .తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు



కావున రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ సర్కార్ ని డిమాండ్ చేశారు .అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచే ప్రతిపాదన చేస్తున్నది దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతుందనీ. మండిపడ్డారు పది సంవత్సరాల నుండి నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయస్సును పెంచాలనే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు

నిరుద్యోగ యువత సమస్యలు పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ కి సన్మానం

నాగర్ కర్నూల్ జనవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి లాయర్ నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం వారి స్వగృహం నందు మన కళాశాల తరపున ప్రిన్సిపాల్ పరంగి రవి గారి ఆధ్వర్యంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించడం ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృకి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరంగి రవి,అధ్యాపకులు డాక్టర్ ర్. వెంకటయ్య,బి.జాన్ బాబు,డాక్టర్, కే అశోక్ కుమార్,డాక్టర్ జి, లక్ష్మ గౌడ్, డాక్టర్ కృష్ణ గోపాల్, డాక్టర్ కె ఈశ్వర్ లాల్,మల్లయ్య, గోపాల్, గాయత్రి, అధ్యాపకేతర సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వి నరసింహారావు, రికార్డు అసిస్టెంట్ బి. నరసింహులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ హిందీ దినోత్సవం...

జడ్చర్ల : జనవరి 10 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ పాఠశాలలో ప్రపంచ హిందీ దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. హిందీ జాతీయ భాష తోపాటు ప్రపంచ భాషగా అభివృద్ధి చెందుతుందని ప్రతి విద్యార్థి హిందీపై పట్టు సాధించి జాతీయస్థాయి అనేక పోటీ పరీక్షలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. హిందీ ఉపాధ్యాయులు తాహేర్ మరియు అంజలీదేవి హిందీ ఇతిహాసం హిందీ నేర్చుకోవడం వల్ల ప్రయోజనాలు తెలియజేశారు. హిందీ నేర్చుకోవడం వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. హిందీ ఉపాధ్యాయులు తాహేర్ అంజలీదేవి విద్యార్థులు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహినాపర్వీన్, కృష్ణయ్య, అమరేందర్, ఉమాదేవి, శశిధర్, అనసూయ, అబ్దుల్ బారి, కరుణాకర్, గోవర్ధన్, శ్రీనివాస్ శెట్టి, ఆంజనేయులు, మల్లికార్జునలింగం, కృష్ణ, రవికుమార్, మదన్ కుమార్, అశోక్, లావణ్య పాల్గొన్నారు.



## శ్రీ వైష్ణవి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**మంగపేట, జనవరి 10(ప్రజా జ్యోతి ):** మంగపేట మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు పండగల విశిష్టత సాంప్రదాయాలు సంస్కృతిల విషయాలు.అర్థమయ్యేలా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సమక్షంలో భోగిమంటలు,హరి దాసులు,రంగవల్లులు, కోలాటాలు,సోది చెప్పడం, విద్యార్థులు గాలిపటాలు ఎగరవేయడం లాంటి కార్యక్రమాలతో పండగ వాతావరణం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ ప్రిన్సిపాల్ రావుల రాజేశ్వర్ రావు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**కాళేశ్వరం జనవరి10(ప్రజాజ్యోతి)** పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ రామాలయంలో ఉదయం 4.30 గంటలకు ఉత్తరద్వార గుండా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ అర్చక బృందం గరుడ వాహనంపై సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులకు తిరుప్పావై సేవా కాలం,చతుర్వేద పారాయణం, నవహారతులు , విశేష పూజలు నిర్వహించారు. ఉత్తరద్వారం ద్వార భక్తులు స్వామి వారిని దర్శించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ మారుతి,స్థానికులు,భక్తులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 10:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శుక్రవారం సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ చేతుల మీదుగా అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ కార్యదర్శి, కట్కూరి నరేందర్ ప్రధాన కార్యదర్శి ఎంకం కిషోర్ సరోజన రాజేష్ రమణ రఘు మహేందర్ లు పాల్గొన్నారు.

## కాళేశ్వరం దేవస్థానం స్థాయిని పెంచాలి



**కాళేశ్వరం జనవరి10(ప్రజాజ్యోతి)** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవాలయం స్థాయిని పెంచాలని మండలకాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేత రాజబాబు దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్‌కు వినతపత్రాన్ని అందజేశారు. ఆలయ స్థాయిని పెంచి సహాయ కమిషనర్ హోదా కల్పించాలని ఆయన కోరారు. అలాగే ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గూర్చి ఆయన వివరించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి: ఎస్సై సుధాకర్

### మంచి అలవాట్లను అలవర్చుకోవాలి- గుర్రపు రవీందర్




**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జనవరి 10.** మంచి అలవాట్ల ను అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని భూపాలపల్లి ఎస్సై సుధాకర్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని మంజునగర్ ఏ.ఎస్.ఆర్ గార్డెన్ లో భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపాల్ హరికృష్ణ ఆధ్వ ర్యంలో కాలేజి సెలబ్రేషన్ డేను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైకియాట్రిస్ట్ మురళీధర్ భూపాల్ పల్లి ఎస్సైలు సుధాకర్ రెడ్డి, గీత హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ మంచి అలవా టులను అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని, వాట్సాప్ లో వచ్చే తెలియని లింకులను ఓపెన్ చేసి సైబర్ నేరాల బారిన పడవద్దని, ఇబ్బందులకు ఎవరైనా గురిచేస్తే పోలీస్ స్టేషన్ సంప్రదిం చవచ్చని, ఫ్రెండ్లీగా మీ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ మొగిలి, రాజేష్, నరేందర్, నరేష్, ఆనంద్, ప్రవీణ్, రవీందర్, రాజు, రంజిత్, మమత, అనూష, స్వర్ణలత, శేఖర్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగపేట ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**మంగపేట, జనవరి 10(ప్రజా జ్యోతి ):** సంక్రాంతి అనేది సూర్యుడు మకర రాశి లోకి ప్రవేశించడం వల్ల జరిగే మకర సంక్రమణం నే మకర సంక్రాంతి గా తెలుగు ప్రజలు జరుపుకునే ఎంతో ప్రాముఖ్యమైన విశిష్టమైన పెద్ద పండుగ అని,పండుగలు అనేవి మన సంస్కృతి సాంప్రదాయాలును మర్చిపోకుండా విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యత ను,విశేషాన్ని తెలియచే యడానికి సందర్భోచితంగా ఉపయోగకరంగా ఉం టాయని మంగపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పోదెం మేనక అన్నారు. శుక్రవారం రోజున ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక ,ఉన్నత పాఠశాల విద్యార్థులతో తెలుగు ప్రజలు ఎంతో ఇష్టంగా కొత్త పంటలు ఇంటికి వచ్చే సమయానికి చేసుకునే మకర సంక్రాంతి పండుగ సంబరాలను ముందస్తుగా నిర్వహించారు.ఈ సందర్భంగా భోగిమంటలు ఏర్పాటుచేసి, రంగవల్లులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు కూడా అందజేశారు.ఈ సంబరాలలో విద్యార్థులు అందరూ ఎంతో సంతోషంగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి,సామ్రాజ్యం ,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ యం వెంకటస్వామి మరియు ఉన్నత ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెల్ టవర్‌ను తొలగించాలని మున్సిపల్ టిపిఓకి వినతి




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 10.** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కారల్ మార్క్స్ కాలనీ 25వ వార్డులో ఉన్న సెల్ టవర్ ను తొలగించాలని, అదేవిధంగా మంచినీటి సరఫరా కల్పించాలని, అంతర్గత సమస్యలు పరిష్కరించాలని, కోతులు కుక్కలు బెడద నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్లతోకూడిన వినతి పత్రాన్ని టౌన్ ప్లానింగ్ అధికారి గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ.. 25వ వార్డులో ఉన్న సెల్ టవర్ వల్ల ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని దాని నుండి వచ్చే రేడియేషన్ వల్ల ప్రజల ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని దాన్ని తొలగించాలని ఎన్నిసార్లు మొరపెట్టు కున్నా అధికారులు స్పందించడం లేదన్నారు.. అంతేకా కుండా రెన్యువల్కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు సెల్ టవర్ నుతొలగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు సమ యపాలన పాటించకుండా రావడం వల్ల కాలనీవాసులు నాన ఇబ్బందులుఎదుర్కొంటున్నార న్నారు. వచ్చిన నీరు కూడా ఎక్కువ సమయంరాకపోవడం మూలాన ఎటు సరిపోవడం లేదన్నారు..

కొంత ఎక్కువ సమయం కేటా యించాలని విన్నవించారు.. కోతుల కుక్కల బెడద నుండి కాలనీ వాసులను రక్షించే ప్రయత్నం చేయాల న్నారు. అంతేకాకుండా కాలనీలో అంతర్గత సమస్యలను పరిష్కరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల జోసెఫ్, సిపిఐ 25వ వార్డు శాఖ సహాయ కార్యదర్శి యాకూబ్ పాషా, రాజేందర్, పల్లెల రజిత, పెద్దమామల సంధ్య,నాగచందన, తో పాటు 25 వ వార్డు శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలి



### ఆధ్యాత్మిక ,సాహితి, క్రీడల పట్ల సామాజిక బాధ్యత కలిగి ఉండాలి: ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి ,జనవరి 10, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన కబడ్డీ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ముఖ్య అతిథిగా పాల్గొని,క్రీడాలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని- రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు. మొదటి ఆటలో క్రీడాకారులతో పాటు కబడ్డీ ఆట ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను సంక్రాంతి పర్వదినం సందర్భంగా,జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు,సాంప్రదాయ క్రీడా ఆయన కబడ్డీ నిర్వహించడం సంతోషదాయకమని, నేటి యువతలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు, ఆధ్యాత్మిక సాహితి క్రీడల పట్ల అందరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన క్రీడాకారులు గెలుపును నిలుపుకోవాలని,ఓడినవారు గెలుపు కోసం ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,ప్రధనోపాధ్యాయులు కృష్ణా మూర్తి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, తాజా మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,

## కోటగుళ్ళకు ముక్కోటి శోభ

**గణపురం రూరల్ ప్రజాజ్యోతి జనవరి 10:** స్వామివారికి ప్రత్యేక పూజలు పట్టు వస్త్రాలను బహుకరించిన హైదరాబాద్ వాస్తవ్యులు వెంకటేశ్వరుని నామాలరూపంలో గణపేశ్వరుని అలంకరణకాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు ముక్కోటి ఏకాదశి శోభ సంతరించుకుంది. ధనుర్మాసం సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ కు చెందిన వి సుధా కనకదుర్గ వరప్రసాద్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా స్వామివారిని వెంకటేశ్వర స్వామి నామాల



రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ



**మంగపేట, జనవరి 10(ప్రజా జ్యోతి ):** ఏజెన్సీ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించి విద్యార్థుల అభ్యున్నతికి సహకరించాలని మంగపేట మండల విద్యాశాఖ అధికారిణీ పోదెం మేనక అన్నారు. మండల పరిధిలోని గొందిగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న 20 మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగ్స్ మరియు నోట్ బుక్స్,పెన్సిల్స్ తదితర వస్తువులను నరసింహసాగర్ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి దేవేందర్ ఆర్థిక సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందించిన దేవేందర్ కి మండల విద్యాశాఖ తరపున,పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల సూక్య ,గ్రామానికి చెందిన శ్రీకాంత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం,జనవరి 10. ప్రజాజ్యోతి:** మహాముత్తారం సబ్ స్టేషన్ లోరెండవ శనివారం 33/11కేవి మెయింటనేన్స్ పనుల దృష్ట్యా ఈరోజు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.కావున మహాముత్తారం సబ్ స్టేషన్ గ్రామాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ అధికారులు కోరారు.

## కాళేశ్వరం ఎస్సైగా తమాషా రెడ్డి

**కాళేశ్వరం జనవరి 10 (ప్రజాజ్యోతి)** కాళేశ్వరం ఎస్సై గా తమాషా రెడ్డి నియామకమ య్యారు. ఈ మేరకు శుక్రవారం ఎస్పై కిరణ్ ఖరే ఉత్తర్వులు జారీ చేశారు. పలిమెల ఎస్సైగా విధులు నిర్వర్తించిన తమాషా రెడ్డి బదిలీ పై కాళేశ్వరం వచ్చారు. సోమవారం ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది.



## మరోసారి అధ్యక్షురాలుగా గుమ్మడి శ్రీదేవి

**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 10:** కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గుమ్మడి శ్రీదేవి చైర్పర్సన్ మార్కెట్ కమిటీ చిట్యాల ఎన్నికయ్యారు. శుక్రవారం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా ఆర్డర్ కాపీనిఅందుకున్నారు. నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## బిజెపి ప్రెసిడెంట్ ఎంపిక

### మండల కేంద్రంలో ర్యాలీ బాణాసంచా కాల్చి వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10:** గణపురం మండల బిజెపి అధ్యక్షులుగా ఊర నవీన్ రావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి , జిల్లా సభ్యత్వ కన్వీనర్ జన్నే మొగిలి పాల్గొని నూతనంగా ఎన్నికైన నవీన్ రావును ఘనంగా సన్మానించారు. అనంతరం బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పాపిరెడ్డి,దామోదర్ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిశెట్టి పున్నమ్ చందర్ మండల బూత్ అధ్యక్షులు రాజశేఖర్, హరిలాల్,మొగిలి, నరేందర్, రమేష్, నరేష్, భారతమ్మ, సాయి, జశ్వంత్, వంశీ కార్యకర్తలు కృష్ణ రెడ్డి, రాజశేఖర్,అరుణ, భార్గవ్, శివ, సంపత్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ నిధుల మంజూరు పట్ల హర్షం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 10:** రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య తెలిపారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం 11 వందల కోట్లను చెల్లించడంతో పాటు పెండింగ్లో ఉన్న 7 వందల 30 కోట్లను విడుదల చేస్తూ 22% ప్యాకేజీలను పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మహా కుంభాభిషేకం పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్

**కాళేశ్వరం జనవరి10(ప్రజాజ్యోతి)** కాళేశ్వరం లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ అధికారులకు సూచించారు. శ్రీ కాళేశ్వరం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 7 నుండి 9 వరకు కాలేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహా కుంభాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని వారికి ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేయాలని అలాగే మే నెలలో జరిగే సరస్వతి పుష్కరాల వరకు పెండింగ్లో ఉన్న పనులన్నీ కంప్లీట్ చేసి ఆయా శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో దేవాదాయ శాఖ అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కుంభాభిషేకానికి రాజగోపురంపై ఒకేసారి 20 మంది వరుసగా నిల్చడానికి ఏర్పాట్లు చేయాలని ప్రతిరోజు సుమారు పొరుగు రాష్ట్రాల నుండి 50 వేల మందికిపైగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుందని వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించాలని రద్దీదృష్ట ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు అంబులెన్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. బట్టలు మార్చుకునే గదులు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని జన సందోహం ఉండే చోట చలువ పందిళ్లు వేయించాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల వాలంటీర్ల సహాయం తీసుకోవాలని అన్ని శాఖలు టీం వర్క్ చేసి విధుల్లో నిర్లక్ష్యం అని చెప్పకుండా ఉండాలని అన్నారు. మళ్లీ తాను కుంభవిశేకానికి వస్తానని మిగిలిన పనులను పూర్తి కావాలని నేషనల్ హైవే కుదురుపల్లి వద్ద డివైడింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అగనం కలెక్టర్ విజయలక్ష్మి, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈవో మారుతి, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిపిఓ వీరభద్రయ్య, భూపాలపల్లి ఎఎస్పీ బోనాల కిషన్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, తోపాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

## లకావత్ యాకు నాయక్, సర్పంచుల ఫోరం మండల మాజీ ఉపాధ్యక్షులు



తుంగతుర్తి, జనవరి 10,(ప్రజా జ్యోతి): గత ప్రభుత్వ హాయంలో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించాలని మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలాంటివని ప్రభుత్వాలు చెబుతుంటాయి కానీ వాటి వ్యవస్థను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని అన్నారు. అలాంటి గ్రామ పంచాయతీలకు గత సంవత్సరం నుండి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పల్లెప్రకృతి వనాలు,క్రీడా ప్రాంగణం, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు,వీధి దీపాల నిర్వహణ,ట్రాక్టర్ నిర్వహణ,సీసీ రోడ్డు, డ్రైనేజీ, మిషన్ భగీరథ, స్మశానవాటికలో బోర్ మోటార్, పారిశుద్ధ్య పైపుల లీకేజీ మరమ్మతుల పనుల యం.బి రికార్డు చేసుకొని ఉన్నప్పటికీ పనులపై పెండింగ్ లో బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గత సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని లేనిచో గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకుంటామని అన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు.

# శ్రీ విద్యా భారతి పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

## ఆకట్టుకున్న ముగ్గులు, భోగి మంటలు ఆడి పాడిన విద్యార్థులు

తుంగతుర్తి, జనవరి 10, (ప్రజా జ్యోతి): పల్లె సంస్కృతిని భావితరాలకు తెలిపే ప్రతిబింబాలే పండుగలని శ్రీ విద్యా భారతి పాఠశాల ప్రిన్సిపాల్ పి.మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు



అనుగుణంగా విద్యార్థులు రంగవల్లుల ముగ్గులు వేశారు. అంతరం భోగి మంటలు వేసి నృత్యాలతో కేరింతలతో సందడి చేశారు ఈ మేరకు పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలలో వేసిన రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వెంకట గోపాల్, నజీర్, ఉపాధ్యాయ బృందం లింగమూర్తి, సురేష్, సరిత, రమేష్, ఉమా, రాధా, స్వప్న, అనిత, మున్ని తోపాటు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్రాతి పండగ సందర్భంగా నవోదయ పాఠశాలలో ముగ్గుల పోటీలు

చింతపల్లి జనవరి 10 (ప్రజాజ్యోతి) సంక్రాతి పండగ సెలకవులు రావడంతో ముందోస్తుగా విద్యార్థిని, విద్యార్థులకు పలు పాఠశాలల్లో వివిధ రకాల ఆటలపోటీలు ఘనంగా నిర్వహించారు.చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు సమీపంలో ఉన్న నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు గాలపటం పోటీలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆనంతుల జంగయ్య గౌడ్




తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు ,ఉపాధ్యాయులు వంశీ కృష్ణ, సంధ్యారాణి,నాజీయా, మాలతీ,కావ్య,జమీరా,మమత, అమ్రీన్,శివమణి పాల్గొన్నారు.

# నాంపల్లి గాంధీజీ లో సంక్రాంతి సంబరాలు

నాంపల్లి,జనవరి,10(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాల్లు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో, ఆటపాటలతో, విద్యార్థుల హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి, ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు. అదేవిధంగా రేగు పండ్లను నీళ్లల్లో వేసి, ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, చిల్కూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టం.. రైతుల చుట్టం



మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన పరిష్కారాలు చూపారు. ఈ నేపథ్యంలో అభ్యంతరాలు తలెత్తితే అప్పీలు చేసుకునే అవకాశం ఉంది.

## వారసత్వ బదిలీ...

పాత చట్టంలా కాకుండా భూభారతిలో వారసత్వ బదిలీపై కుటుంబ సభ్యులకు తహసీల్దార్ నోటీసులు జారీ చేస్తారు. విచారణ జరిపి మ్యుటేషన్ ఉత్తర్వులు జారీ చేస్తారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలుకు అవకాశం ఉంటుంది.

## అసైన్డ్ భూములకు పట్టాలు...

అసైన్డ్, లావణీ తదితర భూములకు సంబంధించి ఇందులో అవకాశం ఉంది. గతంలో వీటికి పాస్ స్తకాలు జారీ చేయలేదని గుర్తించారు. తాజాగా రైతులు దరఖాస్తులు చేసుకోకున్న పట్టాపాస్ పుస్తకాలు అయితే జారీ చేస్తారు. అవసరమైతే విచారణ జరుపుతారు.

## అప్పీళ్ల వ్యవస్థ..

18 రకాల భూములకు సంబంధించి యజమాన్య హక్కుల మార్పిడిలో సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. కోర్టుకు వెళ్లకుండా నేరుగా కలెక్టర్ కు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. 18 రకాల భూముల్లో ఆరు తహశీల్దార్, మిగిత భూములకు ఆర్డీవో మ్యుటేషన్ పూర్తి చేస్తారు. అంతేకాకుండా అభ్యంతరాలపై అప్పీలు పోయే అవకాశం కల్పించారు. తహసీల్దార్ పై ఆర్డీవోకు, ఆర్డీవోపై కలె క్టర్ కు, కలెక్టర్ పై ల్యాండ్ ట్రిబ్యునల్ వరకు అప్పీలు చేసుకునే అవకాశం ఉంది.

## మ్యుటేషన్ పై..

ఒకరి చేతిలో భూములు ఉండగా రికార్డుల్లో పాత యజమానుల పేర్లు ఉంటే అడ్డుకోవచ్చు. మ్యుటేష న్ ను రద్దుచేసే అవకాశం ఆర్డీవోకు ఉంటుంది. అభ్యంతరాలు ఉంటే కలెక్టర్ కు ఫిర్యాదు చేయవచ్చు. రిజిస్టర్ దస్తావేజుల ద్వారా జరిగిన మ్యుటేషన్లలో తప్పులు ఉన్న ఆర్డీవోకు అప్పీలు చేసుకునే అవకాశం ఉ ంటుంది.

## కొత్త పాస్పుస్తకాల జారీ విధానం...

రక్షిత కౌలుదారులకు, ఇనాం భూములకు ధ్రువీకరణ పత్రం ఇచ్చే అధికారాలు కలెక్టర్ కు కల్పించారు. వేరువేరు చట్టాల ద్వారా హక్కులు దాఖలు పడిన సమయంలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఆర్డీవో పాస్పుస్తకాలను జారీ చేస్తారు. ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కార బాధ్య తలను తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు అప్పగించారు. అంతేకాకుండా క్రిమినల్, శాఖ పరమైన చర్యలు పాత చట్టం ప్రకారం కొనసాగుతాయి. ఈ చట్టం ద్వారా పాస్పుస్తకాల రద్దు కలెక్టర్ కు అప్పగించారు.

# కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జనవరి 10, (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గీతకార్మికుల రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా 275





మంది కల్లు గీత కార్మికులకు మంజూరైన కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రైతుబిడ్డ అని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన ఉందన్నారు. గీత కార్మికులకు రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మికులను గుర్తించి వారికి ప్రభుత్వం కిట్లు అందజేస్తుందన్నారు. గీత కార్మికులకు ప్రమాద బీమా కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేసియా చేయల్లిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. నాటి ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు నాలుగు సార్లు మాఫీ చేస్తే, నేడు ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.2 రెండు లక్షలు ఏకధాటిగా ఒకేసారి రైతు రుణ మాఫి చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అన్నారు. ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ముందుకు కొనసాగాలని కోరారు. ఎస్సారెస్పీ కాల్వ ద్వార నీళ్లను తుంగతుర్తికి తీసుకొచ్చిన ఘనత బి.యన్.రెడ్డిది అన్నారు. నన్ను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించిన ఈ నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకోలేనిది అన్నారు. ఈ ప్రభుత్వం నికార్జన ప్రజాప్రభుత్వం, ఆశిస్తూ పాలనపై ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిందని ఈ నియోజకవర్గాన్ని అన్ని సంఘాల్లో అభివృద్ధి చేయడానికి నా సాయి శక్తులకు చేస్తానని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొల్లు.. పొల్లు, నుజ్జు.. నుజ్జుగా ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.
ఈకార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నూతనకల్ సింగిల్ విండో చైర్మన్ జయసుధ,తహసిల్దార్ పి. దయానంద్,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జి.అనసూర్య, ఎంపీడీవో శేషు కుమార్, బిసి వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ గామయ్య, ఎక్సైజ్ సీఐ రజిత, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,నల్లు రాంచంద్రా రెడ్డి,రేగటి రవి,దాసరి శ్రీను, రేగటి వెంకటేష్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపూరి శ్రీకాంత్ గౌడ్,తుంగతుర్తి పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, ఎక్సైజ్ సిబ్బంది,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల జనవరి 10 ప్రజా జ్యోతి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వారోత్సవాలు సందర్భంగా చిట్యాల మండలంలోని గ్రామాలలోని



ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ %యూఖుఖీ% చిట్యాల మండలం శాఖ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయిని ని శాలువాతో సత్కరించి సావిత్రిబాయి చిత్రపటం జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా %యూఖుఖీ% రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి బడుగు అరుణ మాట్లాడుతూ, నేటి తను ఉపాధ్యాయినీలు అందరూ సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని మహిళా సమాజం అభివృద్ధి కోసం నిస్వార్ధంగా పనిచేయాలని వారి స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపు ఇచ్చారు. మహిళా ఉపాధ్యాయులను గౌరవించుకోవడం పట్ల అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇది మాకెంతో సంతోషాన్ని, ఉపాధ్యాయుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేయడానికి మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ చిట్యాల మండల శాఖ ధన్యవాదాలు , కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి బడుగు అరుణ, మండల శాఖ అధ్యక్షులు శ్రీ ఏశమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు శ్రీమతి జానకి,శ్రీ రంగా రామలింగయ్య, ప్రధాన కార్యదర్శి గడగోజు సతీష్, కోశాధికారి తోట చంద్రశేఖర్, కార్యదర్శులు శ్రీమతి డాక్టర్ ఉప్పల పద్మ,శ్రీమతి మందుగుల అండాలు, పూర్వ అధ్యక్షులు బొప్పని యాదయ్య, పొట్టబత్తుల శ్రీనివాస్, విజయలక్ష్మి, రాధ, రఘు, సాయిబాబా, చంద్రశేఖర్, దాసరి శ్రీరాములు, రామ్మోహన్, సకినాల రవి, హనీష్ ఫాతిమా,వై. జానకి, ఎ. జ్యోతి, కౌసల్య, సాదిక్ తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

చందూరు, జనవరి 10 (ప్రజా జ్యోతి): చందూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం



పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాల్లు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో, ఆటపాటలతో, విద్యార్థుల హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి, ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు. అదేవిధంగా రేగు పండ్లను నీళ్లల్లో వేసి, ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు గా నసుబోతు సైదులు ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నిక



అడ్డ గూడూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ అడ్డగూడూరు మండల అధ్యక్షునిగా నసుబోతు సైదులు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది అని విలేకరుల సమావేశంలో తెలియజేశారు ఇట్టి అవకాశం కల్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు గారికి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి గారికి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య గారికి తుంగతుర్తి కన్వీనర్ కాప రవి కుమార్ గారికి జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు రావు గారి కి మండల సీనియర్ నాయకులకు మండల నాయకులకు గ్రామ శాఖ బూత్ అధ్యక్షులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు నా పైన ఉంచిన నమ్మకం తో అందరి సహకారంతోపార్టీ అభివృద్ధికి అధికారమే లక్ష్యంగా పనిచేస్తానని కార్యకర్తలకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పార్టీ అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతాం అందిస్తానని తెలియజేశారు.

# రైతులను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

## రైతుకు ఎకరానికి 15.000ఇవ్వాలి బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్

భువనగిరి,జనవరి 10(ప్రజాజ్యోతి) భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో రైతు సమస్యల,పరిష్కారానికై తహేసిల్దార్ కార్యాలయం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పడమటి జగన్ మోహన్ రెడ్డి మరియు కిసాన్ మోర్చా,పట్టణ అధ్యక్షులు తాడూరి బాల శంకర్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాణిక్యం రెడ్డి,మాట్లాడుతూ ఎన్నికల సమయంలో



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని,కాబట్టి ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టో లో పేర్కొన్న,2 లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీని సంపూర్ణంగా అమలు చేయాలని,కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా ఎకరాకు 15 వేల రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని, వ్యవసాయ కూలీలకు,12000 సంవత్సరానికి వెంటనే చెల్లించాలి అని,రైతు భరోసా వ్యవసాయ కూలీలకు కూడా వర్తింపజేయాలి అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ఇవ్వాలని,అలాగే ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన పథకాన్ని రాష్ట్రంలో వెంటనే,అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని లేని యెడల కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి,చందా మహేందర్ గుప్తా,ఆకుతోట రామకృష్ణ, ఉడుత భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదరర్శులు రాళ్లబండి కృష్ణచారిరత్నపురం శ్రీశైలం,ఉడుత ఆంజనేయులు,కృష్ణారెడ్డి, ఎండి మహమ్మద్,మంగు నరసింహారావు,కానుకుంట్ల రమేష్,మల్లికార్జున్,తుమ్మల నాగేష్,తిరుమలేష్,వాస నర్సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జనవరి 10(ప్రజాజ్యోతి): భువనగిరి బస్టాండ్ లో భువనగిరి,నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు 6,నూతన సెటిల్, బస్సు సర్వీసులు ప్రారంబిం చిన,భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం





అనిల్ కుమార్ రెడ్డి గత నెలలో భువనగిరి బస్టాండ్ సందర్శించి ప్రయాణీకులతో, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు, హైదరాబాద్ నుండి వచ్చే బస్సులు భువనగిరి బస్టాండ్ లోపలికి రాకపోవటంతో ప్రయాణీకులకు ఇబ్బంది జరుగుతుందని తెలియ జేసారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ తో ఆర్టిసి అధికారులతో,మాట్లాడి 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంబించారు. నూతన బస్సులు ప్రారంభం అయినందున,ప్రయాణీకులు విధ్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలి



**నాగిరెడ్డిపేట్,జనవరి10(ప్రజాజ్యోతి):**పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్టాన్ ఫోర్డ్ ప్రైవేట్ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేకుండా పాఠాలు బోధించాలని పాఠాలతో పాటు నైతిక విలువలు నేర్పించాలి విద్యార్థులకు దండించకూడదని సిబ్బందికి సూచించారు.విద్యార్థులకు కథల రూపంలో పాఠాలు నేర్పించినట్లయితే విద్యార్థులు తొందరగా అవగాహన చేసుకుంటారని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మతపరమైన విషయాలు మాట్లాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుశీల్ కుమార్, నాగిరెడ్డి ఉపాధ్యాయుల బృందం ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు





**నాగిరెడ్డిపేట్,జనవరి10(ప్రజాజ్యోతి):**నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా గ్రామ శివారులో బోధన్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదుగా ఢీకొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మసాన్ పల్లి గ్రామానికి చెందిన పెద్దఒంటరి శ్రీనివాస్ రెడ్డి బైక్‌పై గోపాల్ పెట్ నుంచి మాసాన్ పల్లి గ్రామానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్నా బైక్‌పై జానకంపల్లి గ్రామానికి చెందిన సొల్లు రాములు గ్రామస్థురాలైన తుమ్మ సమతా తీసుకోని వస్తుండగా ఎదురెదుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని వారిని 108 అంబులెన్సులో మెదక్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి / ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా లిఅర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలుగు ప్రజలందరు భక్తి, శ్రద్దలతో పవిత్రంగా ఈ వైకుంఠ ఏకాదశి పండుగను జరుపుకుంటారని అన్నారు, మహావిష్ణుమూర్తి స్వయంగా గరుడ వాహనదారుడై ముక్కోటి దేవతలతో కలిసి భూలోకనికి వచ్చి దర్శనం ఇస్తాడనేది ప్రజల విశ్వసం అన్నారు మహాభారత యుద్ధంలో శ్రీ కృష్ణుడు, అర్జునునికి గీత బోధించిన రోజుగా కూడా భావిస్తారని అన్నారు.ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకున్నందున దీనిని ముక్కోటి ఏకాదశిగా జరుపుకుంటారన్నారు.ముక్కోటి దేవతల ఆశీర్వాదం తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆ శ్రీవారిని వేడుకున్నట్లు తెలుపుతు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు విజయ్ మృతి బాధాకరం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :**సీనియర్ జర్నలిస్టు, అక్షర విజేత రిపోర్టర్ విజయ్ హఠాన్మరణం చెందడం బాధాకరమని, ఆయన సేవలు మరువలేనివని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున విజయ్ గుండె పోటుతో హఠాన్మరణం చెందడంతో నిజామాబాద్ జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి ప్రెస్ క్లబ్ కమిటీ, వెల్ఫేర్ కమిటీ, స్టాఫ్ రిపోర్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీనియర్ జర్నలిస్టు విజయ్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు విజయ్ కబురు, ఆంధ్రభూమి మన తెలంగాణ, అక్షర విజేత జర్నలిస్టుగా పని చేశారని సమాజానికి ఉపయోగపడే ఎన్నో కథనాలు, వార్తలు రాసారని, ఆయన మన మధ్య లేకపోవడం పత్రికా లోకానికి తీరనిలోటని అన్నారు.

# నూతన గోదాం నిర్మాణానికి స్థలం చదును చేయిస్తున్న డీసీసీబీ డైరెక్టర్





**బోధన్,ప్రజా జ్యోతి, జనవరి 10 :** బోధన్ మండలంలోని అమ్దా పూర్ సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గిర్ధావర్ గంగారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన గోదాం నిర్మాణం స్థలంలోని ముళ్ళ పొదలను తొలగించి, జేసిబి తో శుక్రవారం భూమి చదును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్దా పూర్ సొసైటీలోని రాజీవ్ నగర్ తాండ, ఊట్ పల్లి,అమ్దా పూర్, ఏరాజ్ పల్లి గ్రామాల రైతులకు ఇట్టి గోదాం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.వివిధ గ్రామాల చిన్న,సన్నకారు రైతుల వద్దు ఆరబెట్టుకోవడానికి ప్లాట్ ఫాం కూడ నిర్మిస్తున్నట్లు అయన తెలిపారు.నూతన గోదాం నిర్మాణానికి రైతుల వద్ద నుండి కొనుగోలుకై 2 ఎకరాల స్థలాన్ని నిజామాబాద్ జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ ద్వార 12 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు.అంతే కాకుండా పాత సొసైటీ గోదాం వద్ద సమావేశం హాలు నిర్మాణం, రాజీవ్ నగర్ తాండలో 250 మెట్రిక్ టన్నుల మినీ గోదాం పనులు త్వరలోనే పూర్తి కానున్నాయని అన్నారు.త్వరలోనే గోదాం,సమావేశం హాలు ప్రారంభోత్సవానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగానే నూతనంగా నిర్మించిన సమావేశం హాలు,గోదాంను ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్,సొసైటీ వైస్ చైర్మన్ బోయి తిరుమలేశ్, డైరక్టర్లు,పోతన్న,చిన్న సాయిలు,కుర్మ రాజు, రతన్,నాయకులు సుమన్ గుప్తా,సుదర్శన్,నమిళ్ల సాయి,లక్ష్మణ్ గౌడ్,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదికలో వినతి పత్రం అందజేసిన మాజీ జెడ్పిటిసి




**కామారెడ్డి బ్యూరో,జనవరి 10 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల%శీ% మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున మహాత్మా గాంధీ తెలంగాణ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆడిట్లో భాగముగా దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఈ సమావేశంలో పాల్గొని డిప్యూటీ అసిస్టెంట్ పి.డికి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి పాఠశా లలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో, జూనియర్ కళాశా లలోమరియు ప్రభుత్వ ఆసుపత్రులలో రెసిడెన్షియన్ పాఠశాల జూనియర్ కళాశాలలో ఒక ఉపాధి హామీ పథకం ద్వారా నెలకు ఒకసారి ప్రతి పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని వినతి పత్రంలో తెలియజేశారు. దీనిని జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులు అమలు చేయించే బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ ల కొరుత ఉన్నందువలన విద్యార్థి, విద్యార్థుల కు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇబ్బంది ఉండకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పాల ఉత్పత్తిదారుల కమిటీ మెంబర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య చైతన్య వేదిక కాలమానిని ఆవిష్కరించిన జిల్లా జడ్జి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా జడ్జి కుంచాల సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ ప్రజలకు ప్రజారోగ్యంపై స్వచ్ఛందంగా అవగాహన కలిగించడం హర్షించదగిందని,వృత్తితో పాటు ప్రవృత్తిగా ఖాళీ సమయాల్లో ప్రజలను ఆరోగ్యం పట్ల చైతన్యం పరచడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వీటితోపాటు రక్తదాన శిబిరాలను నిర్వహించాలని,రక్తం దానం పట్ల అవగాహన కలిగిస్తూ రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య చైతన్య వేదిక వ్యవస్థాపకులు , రాష్ట్ర కన్వీనర్ శ్రీఘన్పూర్ వెంకటేశ్వర్లు, జిల్లా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ ఇన్నమూరి,సంస్థ డివిజన్ కన్వీనర్లు నిజామాబాద్ రూరల్ నుండి వైశంకర్,బోధన్ యాదమ్మ,ఆర్మూర్ జక్కుల మోహన్, నిజామాబాద్ అర్బన్ ప్రవీణ్ రెడ్డితో పాటు మండలాల కన్వీనర్లు రాజేందర్, స్వామి, విమలేశ్వరి, సురేందర్,నాగేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి



## ప్రిన్సిపాల్‌ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాలు,మైనారిటీల విద్యార్థిని,విద్యార్థుల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సన్నద్ధం చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐఈవో మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల అనంతరం చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు 90 రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో ఇదివరకే సిలబస్ పూర్తి చేసినందున మరోసారి రివిజన్ తో పాటు ప్రయోగశాలలో ప్రాక్టికల్స్ అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ప్రయోగశాలలో అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చుకోవడానికి ఇంటర్ బోర్డు డబ్బులు సమకూరుస్తుందని అన్నారు. ప్రయోగ పరీక్షలకు ప్రయోగశాలలు సిద్ధం చేయాలని,ప్రతి కళాశాలలో సి. సి. కెమెరాలు బిగించాలని ఆదేశించారు. అర్థ సంవత్సరం పరీక్షలలో వచ్చిన మార్కులను దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణతో పాటు ఎంసెట్,ఎప్ సెట్ తరగతులు కూడా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.



### ప్రిన్సిపాల్‌ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ ల సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమాలపూడి రవి కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నయ్య,ప్రధాన కార్యదర్శి చంద్ర విఠల్,జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## మెనూను అమలు చేయాలి

### విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది ఎమ్మార్వో శ్రావణ్ కుమార్



**రెంజల్, జనవరి 10(ప్రజాజ్యోతి ):** విద్యా వ్యవస్థలో బలోపితం చేసేందుకే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రెంజల్ ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రెంజల్ ఎమ్మార్వో మండల కేంద్రంలో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా భోజనశాల స్టోర్ రూమ్ ను పరిశీలించారు. మెనూ అమలుతీరును పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపితం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే మెనూ సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్,సురేందర్ గౌడ్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టివియువి క్యాలెండర్ ఆవిష్కరించిన డిఈఓ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి అశోక్ శుక్ర వారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ అశోక్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థుల సమస్యల పై పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘం టివియువి అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడంలో టివియువి ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టివియువి రాష్ట్ర కో వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, నిజామాబాద్ నగర కన్వీనర్, సుభాష్, నవిన్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా షాప్‌ల పై టాస్క్ ఫోర్స్ దాడులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నగరంలోని చైనా మాంజా షాప్ ల పై టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించి సుమారు 10 వేల విలువ గల మంజా స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య తెలిపారు. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్చార్జ్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది నిజామాబాద్ టౌన్ 2 పోలీస్ స్టేషన్ పరిధిలో గల పతంగుల షాపులపై దాడి చేశారు. 10 చైనా మాంజా బాబిన్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు 10 వేల రూపాయలు ఉంటుందన్నారు. పతంగుల షాపు యజమానిని తదుపరి చర్య నిమిత్తము టౌన్ 2 ఎస్ హెచ్ ఓకి అప్పగించినట్లు తెలిపారు.

## సాటాపూర్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**రెంజల్, జనవరి 10(ప్రజాజ్యోతి ):** విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలని ఎంపియుపిఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ రవి సూచించారు. రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల ఎంపియుపిఎస్ స్కూల్లో సంక్రాంతి పండుగలో భాగంగా శుక్రవారం రోజున విద్యార్థులు బోధన,బోధనేతర సిబ్బంది రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ అలంకరణలో వచ్చి ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు దేశ,రాష్ట్ర, సాంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు , పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలని ఉద్దేశంతో పాటు వారిలోని కళా ప్రతిభను, వెలికి తీసేందుకు ఈ పోటీలను నిర్వహించామన్నారు.అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గంగారం, పరశురాం, గంగారం, పద్మలత, విజయలక్ష్మి, జ్యోతి, సంధ్య శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మందు బాబులకు ఒక్కరోజు జైలు శిక్ష, జరిమానా

-మరో 15 మందికి 2,500ల చొప్పున జరిమానా

-మైనర్లు, మందుబాబులే టార్గెట్

-పట్టణ సీఐ సంతోష్ కుమార్



తాండూరు జనవరి 10 ప్రజా జ్యోతి:- వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ఇద్దరూ మందుబాబులకు ఒకరోజు జైలు శిక్ష మరో 13 మందికి 1000 రూపాయల చొప్పున జరిమానా విధించిన న్యాయస్థానం. శుక్రవారం రోజు తాండూర్ పట్టణంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా 18 ఏండ్లలోపు వయసు కల్గిన మైనర్లు నడిపే వాహనాలపై తాండూరు పట్టణ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం రోజు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 15 మందిపై కేసునమోదు చేసిన పోలీస్ లు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమ హారతి, ఐఏఎస్ ముందు హాజరపరచగా కేసును పరిశీలించిన తదుపరి పై విదంగా తీర్పు వెల్లడించారాని సిఐ పేర్కొన్నారు.

## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం

పరిగి, జనవరి 10 (ప్రజాజ్యోతి):





విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, కళలను వెలికితీయడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలను ప్రారంభిస్తూ ప్రాధాన్యతను వివరిస్తూ బాలురకు గాలిపటాలు ఎగరవేసే పోటీలను, బాలికలకు ముగ్గులు రంగవల్లిలా పోటీలను నిర్వహించారు. గాలిపటాలు ఎగురవేయడంలోనూ ముగ్గుల పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, ఎన్ నర్సింలు, రాజు, కవిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

-విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



తాండూర్ జనవరి 10 ప్రజా జ్యోతి:- పాత తాండూర్ కు చెందిన నారా సుదర్శన్ రెడ్డి అనే రైతుకు చెందిన రెండు ఎడ్లను జగ్గప్ప అనే వ్యక్తి కాగ్న నది శివారు ప్రాంతంలోని వ్యవసాయ పొలం వద్ద మేతకోసం తీసుకెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వస్తుండగా దారిలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు ఎద్దు తగలడంతో విద్యుత్ షాక్ కు గురైన ఓ ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ ఫార్మర్ వద్ద కంచ ఏర్పాటు చేసి భద్రతపరంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు మొరపెట్టుకున్న కనికరించలేదని ఆవేదన వ్యక్తపరిచారు. కేవలం నేలకు మీటర్ ఎత్తులో ఉండటంతో అత్యంత ప్రమాదకరంగా మారిందని చెప్పారు. ఇలాగే ఉంటే మరింతగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

## మందు బాబులకు ఒక్కరోజు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ జనవరి 10 ప్రజా జ్యోతి:- తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్



పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ ( ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్) ఉమా హారతి కేసును పరిశీలించిన అనంతరం మద్యం సేవించి వివాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు ఒక్కరోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజు ఏఎస్ఐ పవన్ కుమార్, కానిస్టేబుల్ బలరాం లు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా శంకరప్ప, యండి సంయుల్లా (చింటు ) అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై వెళ్లారని చెప్పారు. ఇట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన అనంతరం న్యాయస్థానం ముందు హాజరు పరచగా పై విధంగా తీర్పు వెల్లడించినట్లు చెప్పారు. జిల్లా పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో పాటు 18 ఏళ్ల లోపు వయసున్న మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిజాలను నిర్భయంగా వ్రాయడంలో ముందు వరుసలో ప్రజా జ్యోతి

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 10( ప్రజా జ్యోతి ) పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా



వ్రాస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న ప్రజా జ్యోతి దినపత్రికకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనదని, ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఘనత పత్రికలకే దక్కుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను,ప్రజా సమస్యలను కళ్ళకు కట్టినట్లుగా ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక కథనాలను ప్రచురిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు వెంకట్ రెడ్డి,లింగారెడ్డి,నెహ్రూ,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వచ్చే నెల 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహా ప్రదర్శన

-ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే చేపట్టాలి

-నేడు జరిగే రథయాత్రను జయప్రదం చేద్దాం -ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ల పిలుపు

తాండూర్ జనవరి 10 ప్రజాజ్యోతి:- రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తలపెట్టిన మహా ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శన సభకు నియోజకవర్గంలోని ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. శనివారం రోజు బషీరాబాద్ మండల కేంద్రం నుండి ప్రారంభం కానున్న రథయాత్రను జయప్రదం చేయాలని తాండూర్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు జరగక ముందే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తు తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలకు రానున్న ప్రచార కళనేతల రథయాత్రను అన్ని మండలాల మాదిగ ఉప కులాల ప్రజలు సామాజిక న్యాయన్ని సమర్థించే ప్రజలు కలిసి వచ్చి ఈ రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలరాం మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా



కన్వీనర్ శివాజీ మాదిగ, రవి కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జాని మాదిగ, బాలరాజు మాదిగ, అరవింద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ :

హాజరైన పలువురు ప్రముఖులు :

కోడంగల్ జనవరి 10 ప్రజా జ్యోతి న్యూస్ : వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి





ఘనంగా నివాళులు అర్పించి అనంతరం జయంతి వేడుకలు నిర్వహించారు.

అనంతరం విద్యార్థినీ విద్యార్థుల తో భారీ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుండి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వరకు విద్యార్థినీ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు . వ్యాసరచనలో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు .

మొదటి బహుమతి సాయి శ్రీ నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ , రెండవ బహుమతి విష్ణుప్రియ కేజీ పాఠశాల, మూడవ బహుమతి గాయత్రి ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ వారికి మెమెంటో , మెడల్స్ అందజేశారు. వేడుకలో భాగంగా పలువురు ప్రముఖులు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు వివేకానందుని జీవిత చరిత్ర తెలియజేస్తూ మీరందరూ వివేకానందుని అడుగుజాడల్లో నడవాలని పెద్దల ఎడల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఎడల గౌరవము భక్తి భావంతో మెలగాలని క్రమశిక్షణ అలవర్చుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా మెలగాలని నేటి విద్యార్థులే రేపటి పౌరులని రేపటి పౌరులే దేశానికి వెన్నెముకని కుటుంబానికి, సొంత గ్రామానికి దేశమునకు తమ వంతు సహాయ సహకారాలు అందించినప్పుడే నిజమైన వివేకానందుని వలె దేశభక్తులుగా మార్చారని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో హిందూ యువ వాహిని రాష్ట్ర నాయకుడు సూరారం రాకేష్, వికారాబాద్ జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యదర్శి హరీష్ రావు, కోడంగల్ ఏబీవీపీ కార్యదర్శి నిఖిల్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, మరియు లెక్చరర్లు , ఏబీవీపీ కార్యకర్తలు నరేష్ , రమేష్ , పవన్ కుమార్, పృధ్వి , శేఖర్, లోంటే లకన్, కృష్ణ, అంజి మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అందరికీ సకల శుభాలు జరగాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల దర్శనం

జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు

నందిగామ, జనవరి 10(ప్రజాజ్యోతి): ఉత్తర ద్వార దర్శనంతో స్వామి వారిని దర్శించుకోవడం ద్వారా శ్రీ మహావిష్ణువు అనుగ్రహం కారణంగా సకల శుభాలు కలుగుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్



నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కుటుంబ సభ్యులతో కలిసి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేద మంత్ర చరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆలయ నిర్వాహకులు బక్కని నర్సింహులు ఎమ్మెల్యేతో కలిసి వైకుంఠ ద్వార దర్శనం పూజలను దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఇంట్లో బ్రహ్మీ ముహూర్తంలో శ్రీ లక్ష్మీ నారాయణులను యథాశక్తితో పూజించాలనీ అలాగే విష్ణు సహస్రనామ పారాయణం చేయాలి. ఇక ఆలయాలలో శ్రీ విష్ణువునకు తులసి మాలలను భక్తిశ్రద్ధలతో సమర్పించాల్సి ఉంటుందన్నారు.

ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే పుణ్యఫలం లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో కలిసి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... హిందూ సనాతన ధర్మం ప్రకారం వైకుంఠ ఏకాదశి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున సూర్య భగవానుడు ఉత్తర



దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటారని అన్నారు. ఈ రోజున మనం ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుందని అన్నారు. ఆ శ్రీమన్నారాయణ మూర్తి అనుగ్రహంతో పాటు భవ బంధనాలన్నీ కూడా తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజు ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి మనకు దర్శనమిస్తారని అన్నారు. కాబట్టి ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి అన్నారు ఆ స్వామివారి చల్లని చూపులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న వారిల కె చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరి బస్వం అప్ప, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, రాయికల్ శ్రీనివాస్, మాధవులు, అంజి యాదవ్, బచ్చలి నరేష్, మాణిక్యం, లింగారెడ్డి గూడ అశోక్, నందిగామ శేఖర్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'సంక్రాంతి-గణతంత్ర' వేడుకలు

కళాకారులు, గురువులకు 'కళాకార్ బుక్ ఆఫ్ రికార్డ్స్' అందజేసిన సముద్రాల వేణుగోపాలచారి

ముషీరాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి) : నేటి యువత దేశ భక్తిని పెంపొందించు కోవాలని మాజీ మంత్రి డా.సముద్రాల వేణుగోపాలచారి పిలుపునిచ్చారు. సంక్రాంతి, గణ తంత్ర దినోత్సవ వేడుకలను గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ కెవి.రమణారావు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సముద్రాల ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వేణుగోపాలచారి మాట్లాడుతూ పిల్లలకు సాంప్రదాయ కళల శిక్షణ ఇస్తున్న గురువులు, కళాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి వేదికలను అందిస్తున్న ఏబీసీ ఫౌండేషన్, గ్లోబల్ ఈవెంట్స్, భారత్ ఆర్ట్స్, జై జవాన్ జై కిసాన్, జై కళాకార్ సంస్థల అధినేత లయన్ కెవి.రమణారావు సేవలను కొనియాడారు. ప్రఖ్యాత నాట్యగురువులైన 12 మందిని దైవజ్ఞశర్మ, చకిలం సుధాకర్, డా.పద్మిని నాగులపల్లి, మానస్, డా.నాగుల సత్యంగౌడ్, శ్రీదేవి, లయన్ కెవి రమణారావు తదితరులతో కలిసి సత్కరించి భారత్ వరల్డ్ రికార్డ్స్, కళాకార్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసాపత్రాలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అతిథులు తిప్పరాజు సంపత్, వాడ్లూరి విజయ్ కుమార్, సత్యం గౌడ్, మర్రి నవ్య రావు, బేబీ శ్రీదేవి, కే.పద్మావతి, డింపుల్ శ్రేక్ కాసపాగు, రాజు సన్నీ, సంగీత, నాట్య గురువులు కొండపల్లి నవ్య, పోలోజు సత్యం, కుంభం అనిత కిరణ్, హర్షిణి శ్రీనివాస్, తమ్మినేని అనూష, కావూరి నాగజ్యోతి, మనబంజన జనజీ, కే.జోసెఫిన్ పాల్గొన్నారు.




## శ్రీ ఆది వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కొత్త కుర్మ దంపతులు

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 10( ప్రజా జ్యోతి ) పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పీసీసీ కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ దంపతులు తుర్కయంజాల్ లోని శ్రీ ఆది వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ప్రజాజ్యోతి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,జనవరి 10( ప్రజా జ్యోతి ): పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాలను నిర్భయంగా వ్రాస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న ప్రజా జ్యోతి దినపత్రికకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనదని, ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఘనత పత్రికలకే దక్కుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను,ప్రజా సమస్యలను కళ్ళకు కట్టినట్లుగా ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక కథనాలను ప్రచురిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుడి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్


శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి): పఠాన్ చెరువు లోగల జెపి కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,పటాన్చెరు



కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్. స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణం కనుల పండువగ జరిగింది. అనంతరం శ్రీనివాసునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రాసదములను పుచ్చుకున్నారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సీసాల రాజు,సీనియర్ నాయకులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, స్థానిక సీనియర్ నాయకులు, నివాహకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నికేతన్ మోడల్ హై స్కూల్ లో ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి): సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి డివిజన్ లో గల విద్యానికేతన్ మోడల్ హై స్కూల్ లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ..పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు



అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ రామాచారి, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు

చొప్పదండి, జనవరి 10 ( ప్రజా జ్యోతి): చొప్పదండి లోని గీతా విద్యాలయంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో విద్యార్థినీ,విద్యార్థులు హరిదాసు, గోదాదేవి, సోదమ్మల



వేషధారణలో వచ్చి అలరించారు. విద్యార్థినీలు ముగ్గుల పోటీల్లో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతిలో ముఖ్యమైన భాగం అని ప్రతి విద్యార్థి మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో సంబరాలు నిర్వహించామని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్.లింగారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చొప్పదండి ,జనవరి 10 ( ప్రజా జ్యోతి):** రాబోయే రోజుల్లో వస్తున్న వరుస పండుగలు దృష్టిలో పెట్టుకొని ఊర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చొప్పదండి పోలీసులు ఒక ప్రకటనలో కోరారు. చొప్పదండి మండల ప్రజలు పండగలకి గాని, దైవ దర్శనాలకు గాని వేరే ఊరికి వెళ్ళవలసి వస్తే పక్కింటి వారిని తమ ఇంటిని గమనించమని చెప్పాలని అన్నారు. స్థానిక పోలీసులకు కూడా సమాచారం ఇవ్వాలని తద్వారా పోలీసులు ఆ ఏరియాలో పెట్రోలింగ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఈ జాగ్రత్తలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల బహుకరణ

చొప్పదండి ,జనవరి 10 ( ప్రజా జ్యోతి): చొప్పదండి బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గుర్రం చిన్నఎల్లారెడ్డిరెడ్డి ట్రస్ట్ బాధ్యులు పదివేల రూపాయల విలువ గల ఆరు సీలింగ్ ఫ్యాన్ లను బహూకరించారు. డైనింగ్ హాల్లో విద్యార్థులు కూర్చున్నప్పుడు ఎండవేడికి ఉక్కపోతతో



విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని పలువురు ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించాలని, ఉన్నత విద్యలు చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు సత్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

చొప్పదండి ,జనవరి 10 (ప్రజా జ్యోతి): చొప్పదండిలోని శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు



చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి సంక్రాంతి పండుగ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు భోగిమంటల చుట్టు నృత్యం చేస్తూ సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబరాజు, ఇన్చార్జి మేడి శంబయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ పోలీసు వారి సంక్రాంతి శుభాకాంక్షలు

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 10, ప్రజా జ్యోతి : సంక్రాంతి పండుగ సందర్భంగా తమ పిల్లలు ఉన్నత చదువు కొరకు ఇతర పట్టణాలలో ఉంటున్న పిల్లలు సంక్రాంతి పండుగ గురించి సెలవుల్లో ఇంటికి రాగా వారిని ఆప్యాయంగా స్వాగతించి కుటుంబ సభ్యులందరూ సంతోషంగా జరుపుకోవాలని, పిల్లలకు లైసెన్సు లేకుండా తమ తల్లిదండ్రులు బైకులు ఇవ్వకూడదని ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబ సభ్యులలో విషాదం కలుగుతుందని, కావున పిల్లలకు బైకులు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చైనా మాంజాను ఉపయోగించకుండా తమ పిల్లలకు తగు సూచనలు ఇవ్వాలని, కిరాణం షాపులలో చైనా మాంజాను అమ్మడం నిషేధం ఒకవేళ ఎవరైనా అమ్మిన యెడల కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు.

## గీతా విద్యాలయం ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజా జ్యోతి :జగిత్యాల, జనవరి 10
గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల వాణినగర్ జగిత్యాల పాఠశాల విద్యార్థినులకు ప్రాంగణంలో ముగ్గులపోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది,, సుమారు 100 మంది బాలికలు పాల్గొని ఆకర్షనీయమైన ముగ్గులు వేసి ప్రైమరీ, హైస్కూల్ లెవెల్ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు, అనంతరం భోగిమంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది,,మన సంస్కృతి సాంప్రదాయాలను నైతిక విలువలను బాలబాలికలకు నేర్పించడంలో మన గీతావిద్యాలయం పెట్టింది పేరని మరొకసారి గుర్తు చేశారు,, ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు పేరెంట్స్, ఆచార్యులు, మాతాజీలు పాల్గొని కార్యక్రమాలని విజయవంతం చేశారు.



## నియోజకవర్గ ప్రజలు ఎవరైనా ఇసుకను సరఫరా చేసుకోవచ్చు

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
### తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి.సిఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్ జనవరి 10 (ప్రజా జ్యోతి)
ప్రజల గృహ అవసరాల నిమిత్తం అనుమతులు ఇచ్చిన రెండు ఇసుక రిచ్చుల నుండే ఇసుకను నియోజకవర్గ వ్యాప్తంగా తరలించుకోవాలని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుబ్బారెడ్డి లు తెలిపారు. శనివారం తైసిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇసుక దుర్వినియోగం కావద్దని లక్ష్యంతో ప్రభుత్వానికి ఎలాంటి సుఖం చెల్లించకుండా ఇసుక ట్రాక్టర్ యజమానులు నేరుగా ప్రజలకు వారి గృహ అవసరాలకు జిల్లా కలెక్టర్ నిర్దేశించిన ధరల ప్రకారం సరఫరా చేయాలని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే ఇసుకను తరలించాలని ప్రభుత్వ సెలవు దినాలలో ఎట్టి పరిస్థితులలో ఇసుకను తరలించ వద్దని ఇసుక ట్రాక్టర్ యజమానులకు సూచించారు నియోజకవర్గం లో గట్టేపల్లి, నీరుకుల్లా, రెండు గ్రామాల లోనే ఇసుక రిచ్చులు ఏర్పాటు చేయడం జరిగిందని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పెద్దపల్లి, ఒక ట్రాక్టర్ 1400 రూపాయలు జూలపల్లి, 1700 ఎలిగేడు, సుల్తానాబాద్, 1000 రూపాయలు ఓదెల,11.50 రూపాయలు కాల్వ శ్రీరాంపూర్, ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర మానేరు ప్రాంతం నుండి ఇసుక కు అనుమతులు లేకుండా తీసిన విక్రయించిన ట్రాక్టర్ యజమానులకు మొదటి దఫాగా 25 వేల రూపాయలు, రెండవ దఫాగా 50 వేల రూపాయలు, మూడోసారి పట్టు పడితే ట్రాక్టర్ సీట్ చేస్తామని తెలిపారు, ఇసుక తరలింపులో రెవెన్యూ పోలీస్ మైనింగ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ లు ఎప్పటికప్పుడు పకడ్బందీగా వ్యవహరిస్తారని జిల్లా వ్యాప్తంగా సుల్తానాబాద్ మండలం అంతర్గాం మంథని ముత్తారం 4 ప్రదేశాలలో మాత్రమే ఇసుక రిచ్చులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ట్రాక్టర్ ఉన్న ఏ వ్యక్తి అయినా ఈ రిచ్చుల నుండి



తమ సొంత అవసరాలకు తరలించుకు పోయే అవకాశం జిల్లా కలెక్టర్ కల్పించారని ప్రజలు ఇది గమనించాలని అలాగే ప్రతి ట్రాక్టర్ యజమాని విధిగా ఇంజన్ ఇసుక డబ్బా కు పేపర్లు కలిగి ఉండాలని అలాగే డ్రైవర్ కు విధిగా లైసెన్స్ ఉండాలని ఇసుక వాగు నుండి ఎక్కడికి తరలిస్తున్నారు అనే రికార్డు రెవెన్యూ సిబ్బంది ప్రతిరోజూ నమోదు చేసుకుంటారని విధిగా నిర్దేశించిన ప్రదేశానికి తరలించాలని ఇతర ప్రదేశాలకు తరలిస్తే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. నిబంధనలు ఎవరు అధికమించవద్దని ఇసుక ట్రాక్టర్ యజమానులు సహకరించాలని కోరారు.

## రెసిడెన్షియల్ విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ

చొప్పదండి, జనవరి 10 ( ప్రజా జ్యోతి): రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో, చింతకుంట బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సెలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ శిక్షణ కార్యక్రమం లో 235 మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు




రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారు. విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేశారు. శిక్షణ తర్వాత విద్యార్థులు ఏడాది పొడవునా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లలో పాల్గొంటారు. దీనితో పాటు, వారు స్థానిక, వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటారు. శిక్షణలో కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్, జి డి సి కళాశాల విద్యార్థులు శిక్షకులుగా కీలక పాత్ర పోషించారు.విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సిద్ధాంతాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రాక్టికల్ ప్రాజెక్టులపై పని చేయడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను, కొత్త ఆవిష్కరణల తత్వాన్ని పెంచుతుంది.ఈ కార్యక్రమం ఏ ఎం డి, సి ఎస్ ఆర్ మద్దతుతో నిర్వహించబడింది. సోహం అకాడమీ ప్రతినిధులు మాట్లాడుతూ రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి, సమస్య పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఇప్పటివరకు 347 పాఠశాలలు, 56,218 విద్యార్థులు రోబోటిక్స్ శిక్షణ పొందారు. తెలంగాణలో రోబోటిక్స్ విద్యకు మార్గదర్శకంగా నిలుస్తున్న సోహం అకాడమీ విద్యార్థుల అభివృద్ధికి నూతన అవకాశాలను అందిస్తోంది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, ఎస్ వి పి శ్రీనివాస్, జెవిపి ప్రమోద్ రాజు , మెంటర్ టీచర్ మహేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి పలువురు అరెస్ట్

### అటవీ ప్రాంతంలో ఆటలాడుతున్న వివిధ గ్రామాలకు చెందిన ఆటగాళ్లు
### సర్కిల్ పరిధిలో ఎక్కడైనా పేకాట ఆడినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం: సీఐ నిరంజన్ రెడ్డి

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 10, ప్రజా జ్యోతి:**





మెట్ పల్లి మండలంలోని కోనరావుపేట గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో గల పేకాట స్థావరం పై దాడి జరిపినట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు. సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం కొనరావుపేట గ్రామ అటవీ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా పేకాట స్థావరం ఏర్పరచుకొని కొంతమంది పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు పట్టణ పోలీసు యంత్రాంగం సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్ రెండు బృందాలుగా ఏర్పడి పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని చుట్టుముట్టి 13 మంది వ్యక్తులను పట్టుకున్నారు. కిషోర్, శ్రీనివాస్ కథలపూరు మండలానికి చెందిన వ్యక్తులు గత కొంతకాలంగా ఇతర ప్రాంతాల నుండి పేకాట ఆడే వారిని పిలిపించుకుని వారి వద్ద నుండి డబ్బులు తీసుకుని ఆడిపించేవాడని పోలీసుల ముందు ఒప్పుకున్నాడని చెప్పినారు . మిగిలిన 11 మందిని అదుపులోకి తీసుకొని వారి దగ్గర నుండి 65 వేల500 నగదు రూపాయలు, 9 బైకులు, 11 మొబైల్ ఫోన్లను స్వాధీనపరుచుకున్నారు. స్వాధీన పరుచుకున్న వాటిని కోర్టులో హాజరుపరచబడునని పోలీసులు తెలిపినారు. పట్టుబడిన వ్యక్తులు ముష్కర కిషోర్, తోడేటి చంద్రశేఖర్, కోరుట్ల కల్లెడ లక్ష్మీ నరసయ్య, మోహన్ రావు పేట్, సంతోష్, కథలాపూర్ పెద్ద బోయిని శ్రీనివాస్, కోరుట్ల కందరి నరేష్ రెడ్డి, సిరికొండ ఎండి రఫీద్దీన్, కోరుట్ల గోపిడి కృష్ణారెడ్డి, దూలూరు ఆర్య తిరుపతి, ఉత్తునూరు మార వెంకట్రెడ్డి, సంఘం కనుమల లింగమూర్తి, సుగుణాకర్ రావు జగిత్యాల, చంద్రశేఖర్ రెడ్డి, రాయికల్ గ్రామాలకు చెందిన వారు గా గుర్తించినారు. ఆటగాళ్లను ముష్కరి కిషోర్, పెద్ద బోయిన శ్రీనివాస్ ఆర్గనైజింగ్ చేసి ఫోన్ల ద్వారా వీరిని పిలిపించి పేకాట ఆడిపించుచున్నారని దర్యాప్తులో తెలిసినదని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపినారు.

## నవాబుపేటలో ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు..

### ప్రీమియర్ లీగ్ సీజన్ 5క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలి...
### ప్రైస్ డోనర్స్ ఇనగాల శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి...

చిగురుమామిడి జనవరి 10(ప్రజా జ్యోతి)
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే



క్రికెట్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని రాష్ట్రస్థాయిలో రాణించాలని ప్రైస్ డోనర్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,అపోలో టైర్స్ డీలర్ శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డిలు క్రీడాకారులకు పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 5క్రికెట్ పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి.
ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి,మానసిక ప్రశాంతతకు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని చెప్పారు. నిత్యం ఫోన్లతో కుస్తీ పడుతూ, ఆన్లైన్ గేమ్ లు ఆడుతూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా క్రీడలను విజయవంతం చేయాలని వారు కోరారు.క్రికెట్ పోటీలను భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రైస్ డోనర్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్,ఆర్గనైజర్లు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బత్తిని సురేందర్ గౌడ్, బోయిని వేణుగోపాల్, బోయిని శ్రీనివాస్, బోయిని సాగర్, ఠాగూర్ రాణా ప్రతాప్ సింగ్, గొట్టే రఘుబాబు, బొల్లి శ్రీకాంత్, దాతలు ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్,దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి, గూళ్ల రాజు, బోయిని వంశీకృష్ణ,మహమ్మద్ షాబుద్దీన్, మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్, నాయకులు ఠాగూర్ నరేందర్ సింగ్, మాద శ్రీనివాస్,దిలీప్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి అన్నప్రసాద వితరణ

జమ్మికుంట, జనవరి10, ప్రజాజ్యోతి : ముక్కోటి ఏకాదశి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి శివాలయంలో ఏసీపీ శ్రీనివాస్ జీ, పట్టణ సిఐ వరగంటి రవి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ప్రతి రోజు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శివాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వారిని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు శాలువాతో సత్కరించారు..



## రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో సంక్రాంతి వేడుకలు

చొప్పదండి ,జనవరి 10 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పాఠశాలలో విద్యార్థినిలు ముగ్గుల పోటీలో పాల్గొని ముగ్గులు వేశారు. బాలురు , బాలలతోపాటు ఉపాధ్యాయులు గాలిపటాలు ఎగురవేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ విద్యార్థులను ఉద్దేశించి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకోవాలని, సంక్రాంతి సెలవులు సంతోషంగా జరుపుకోవాలని, సంక్రాంతి పండుగ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసుపునూరి శ్రీధర్ ,గట్టు శ్రీవాణి, సంఘంపట్ల సురేందర్, మాధవరపు శారద, సముద్రాల అంజయ్య, బండపల్లి మల్లికార్జున్, సుంకే ఉమాదేవి పాల్గొన్నారు.

## పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సుల్తానాబాద్ జనవరి 10 (ప్రజా జ్యోతి)
పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, సుల్తానాబాద్ ఆధ్వర్యంలో సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రకాష్ రావు ప్రారంభించారు.



గ్రామంలోని రైతులు చెందిన వివిధ పశువులను పరీక్షించిన పశు వైద్యాధికారి రఘుపతి రెడ్డి అవసరమైన మందులను రైతులకు పంపిణీ చేశారు. పాల డైరీ కేంద్రానికి అత్యధిక పాలు సరఫరా చేసిన రైతులకు కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల శ్రీనివాస్, బొజ్జ మల్లయ్య, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి యన్. మనోహర్, సూపర్ వైజర్ ప్రేమ్ కుమార్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సాధిక్, పాల డైరీ అధ్యక్షులు సుధాకర్ రావు, గోపాల మిత్ర సూపర్ వైజర్ జానీ, మల్లెత్తుల తిరుపతి, ఫక్రుద్దీన్, మీసాల తిరుపతి, శ్రీకాంత్ సత్యం, కార్గిల్ కంపెనీ ప్రతినిధులు, ఇంటాస్ కంపెనీ ప్రతినిధులు , పాల ఉత్పత్తి రైతులు పాల్గొన్నారు.

## నేహా స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

సుల్తానాబాద్ జనవరి 10 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ పట్టణంలోని నేహా స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల ఆవరణలో సంక్రాంతి భోగి పండగల సెట్టింగ్లను ఏర్పాటు చేశారు గ్రామీణ ప్రాంతాల్లో పండగలను ఎలా జరుపుకుంటారో అలా ఆ సెట్టింగ్లను రూపుదిద్దారు చిన్నారులచే హరిదాసులు గోపికల వేసి ధరలు వేయించి వారితో గోదా



కళ్యాణం నిర్వహించి అలరించారు చిన్నారులచే పిండి వంటలు తయారు చేయించి ప్రదర్శించారు స్కూల్ ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు, పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులను పంపిణీ చేశారు. సంక్రాంతి పండగ విశిష్టత గురించి సప్న పిల్లలకు వివరించారు మన ఆచార సంప్రదాయాల గురించి పండుగలు వాటి విశిష్టతల గురించి నేటి తరానికి తెలియచెప్పేందుకే ఇలాంటి వేడుకలు స్కూల్లో నిర్వహించి పిల్లలను భాగస్వామ్యం చేసినట్లు వివరించారు చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాదుల సుగుణాకర్ కోఆర్డినేటర్లు సునీత,వనజా, పలువురు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

కొడిమ్యాల,జనవరి 10,(ప్రజాజ్యోతి): వ్యక్తి అదృశ్యంపై శుక్రవారం కొడిమ్యాల పోలీస్ ఠాణాలో కేసు నమోదైనట్లు ఎస్సై సందీప్ తెలిపారు.బొల్లెంచెరువు గ్రామానికి చెందిన చెల్ల నర్సయ్య ఇంట్లో గొడవ కారణంగా గురువారం తన వాహనంపై ఇంటినుండి వెళ్లిన నర్సయ్య ఇప్పటి వరకు తిరిగి రాలేదు.దీనిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## సంక్రాంతి ముందస్తు సంబరాలు

కొడిమ్యాల,జనవరి 10,(ప్రజాజ్యోతి): ముందస్తు సంక్రాంతి సంబరాలు మండలంలోని విజ్ డమ్,విద్యాభారతి పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని, విద్యార్థులు చేసిన వివిధ రకాల పిండి వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

కొత్తగూడెం/జనవరి10, (ప్రజాజ్యోతి) : పట్టణంలోని భజనమందీర్ వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు హరిదాసు , పల్లె





పడుచు వేషధారణలో అలరించారు. విద్యార్థులు గాలి పటాలు ఎగురవేసి ఆనందపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వి. ఎస్ ఎన్. మూర్తి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష, వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలమని తెలిపారు. సంక్రాంతి సంస్కృతి , సాంప్రదాయాలు విద్యార్థి దశలోనే తెలియజేసేందుకు కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఏజీఎం జయప్రకాష్ పిల్లలు ఎంతో ఆహ్లాదకరంగా ఈ పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్య పిల్లలకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీలు రేణుక, స్రవంతి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జిల్లా నాయకులు కోరం సురేందర్

టేకులపల్లి/ జనవరి 10, (ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలోని మంగ్య తండాలో కళు ళ్ల మెమోరియల్ క్రికెట్ కప్ టోర్నమెంట్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం







సురేందర్, టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తో కలిసి మైదానంలో టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం చాలా అభినందనీయం అనీ తెలుపుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. అదేవిధంగా గెలుపు, ఓటములు ఆటలో సహజం అనీ, అందరు స్నేహపూర్వక వాతావరణంలో ఆడాలని, యువత క్రీడలు వైపు దృష్టి సారించాలని ఎలాంటి విబేధాలు లేకుండా కార్యక్రమాన్ని పూర్తిచేసి సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని వారు కోరుతూ అడ్వాన్స్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మాలోత్ భాస్కర్,ధనలక్ష్మి - తారా చంద్, మాజీ ఉప సర్పంచ్ రాజ్ కుమార్,మండల నాయకులు రెడ్యానాయక్, బానోత్ రవి, బోస్, గణేష్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి వేడుకల్లో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరిగిన ముక్కోటి వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పాల్గొన్నారు. స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని చూసి తరించారు. ముక్కోటి దేవతల ఆశీస్సులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి, రాష్ట్ర నాయకురాలు విజయబాయి తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ కాలనీలో ఆక్రమణలు

### ఇంతింతకాదయా.. రెవిన్యూ శాఖ పట్టించుకోరు... పలుకుబడి ఉన్నవారిదే పెత్తనం

కొత్తగూడెం /జనవరి 10, (ప్రజాజ్యోతి) : సర్వే నెంబర్ 143లో ఉన్న ఇందిరమ్మ కాలనీ







ప్రభుత్వ భూములలో అనేక మంది అన్యాక్రాంతమని పేరు చెప్పి గుట్టు చప్పుడు కాకుండా వేసిన గుడిసెలను మార్చి పెద్ద పెద్ద, ఇల్లుల నిర్మాణాలను చేపట్టారంటే రెవిన్యూ శాఖ ఉన్నట్లా లేనట్లా అనే సందేహం కలగక మారదు. అయితే జానడంత జాగలేని నిరుపేదలు ఆక్రమించుకుంటే రెవిన్యూ శాఖ వెంటనే ద%-%ష్టి సారించి ఆ ప్రాంతం నుంచి వారు వెళ్లేంత వరకు హుకూం జారీ చేస్తారు.
అదే పెత్తందారులు, బడాబాబులు యథేచ్ఛగా ఈ కాలనీలో భూ కబ్జాలు చేస్తే మనకు ఎందుకులే అంటూ మౌనంగా ఉండి పోతారు. సుమారు పదేళ్ల నుంచి ప్రభుత్వ భూమిలో పాగాలు వేసి బ్రతుకుతున్న నిరుపేదరాలైన నీరోడు రాజేశ్వరి అనే మహిళా తాను ఉంటున్న ఇంటి స్థలంలో మరికొందరు పెద్దలు దౌర్జన్యంగా ఆక్రమించుకుని ఆ భూమి మాదంటే మాదే అని అంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఆ మహిళను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సాక్ష్యాత్తు రెవిన్యూ శాఖ అధికారులే అనుమతి ఇచ్చారని, అందుకు సంబంధిత పత్రాలు మా దగ్గర ఉన్నాయని తక్షణమే ఈ కాలనీను వదిలి వెళ్లి పోవాలని డిమాండ్ చేస్తున్నారు. రెండు వర్గాలకు జాగ కోసం నిత్యం జగడం జరుగుతున్నప్పటికీ రెవిన్యూ శాఖ మాత్రం చోద్యం చూస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు సర్వే నెం. 143 ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న ప్రభుత్వ భూ ఆక్రమణలను రెవిన్యూ శాఖ పరిరక్షించక పోతే మరికొంత ప్రభుత్వ భూమి ఆక్రమణ చెరలో చిక్కుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి అర్హులైన నిరుపేదలకు భూ పంపిణి చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

**పేరుకు మాత్రం ఇందిరమ్మ కాలనీ ఆ కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల చేతుల్లో చిక్కుకున్నాయి. విచ్చలవిడిగా ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు ప్రభుత్వ భూములను కాజేశారు. నిలువ నీడ లేని నిరుపేదలు మాత్రం ఆ జాగల్లో అడుగు పెట్టాలంటే జర భద్రంగా ఉండాల్సిందే. బోలెడన్ని పైసలు ఉండి పలుకుబడి ఉన్న వారిదే. పెత్తనం కొనసాగిస్తూ ఇది నా జాగా ఎవరు ఆపుతరో చూస్తా అంటూ కొందరు బడాబాబులు భూ ఆక్రమణలు జోరుగా కొనసాగించి క్రయ విక్రయాలు యధేచ్ఛగా సాగిస్తున్నారు. ప్రభుత్వ భూ పరిరక్షణకు కృషి చేయాల్సినా రెవిన్యూ శాఖ అటు వైపు క న్నెత్తైనా చూడక పోవడం వెనుక బోలెడన్ని అనుమానాలు తావిస్తున్నాయి. ఒక్కొక్కరికి రెండు, మూడు ఇల్లులు ఉండడం వెనుక ప్రభత్వ స్థలాలలను పాగా వేసి ఏ బిడ్డ.. ఇది నా అడ్డ.. అంటూ సంబంధిత అధికారులకే సవాలు విసురుతున్నారంటే ఇందిరమ్మ కాలనీలో భూ భకాసురులకు బడాబాబులు అభయ హస్తం ఇస్తున్నట్లు తెలుస్తుంది.**

## అథ్లెటిక్స్ లో రాణించిన అంగన్వాడి టీచర్ కు ఘన సన్మానం

### ఏజెన్సీలో రాణించిన ఆణిముత్యం

బూర్గంపహాడ్ /జనవరి 10 (ప్రజా జ్యోతి) : అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తూనే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో ప్రతిభ కనబరచిన అంగన్వాడి టీచర్ కనితి కృష్ణవేణి కి గ్రామస్తులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టుదల,కృషి ఉంటే వయసు అడ్డురాదని నిరూపించిన అథ్లెట్ కణితి కృష్ణవేణి ప్రతిభ అభినందనీయమని అన్నారు. జనవరి 4,5 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ కంపిటేషన్లో 100 మీటర్స్ లో మూడవస్థానము, 200 మీటర్స్ లో రెండవ స్థానం లాంగ్ జంప్ లో రెండవ స్థానం 4ఐ100 రిలే లో మూడవ బహుమతి లను సాధించిన బూర్గంపహాడ్ మండలం తాళ్లగొమ్మూరు గ్రామ అంగన్వాడీ టీచర్ కణితి కృష్ణవేణి మండలానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా తాళ్ళగొమ్మూరు గ్రామ పెద్దలు, మండల అంగన్వాడీ టీచర్లు, స్థానిక నాయకులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తాళ్ళగొమ్మూరు అంగన్వాడీ కేంద్రంలో కణితి కృష్ణవేణికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ఈ రోజుల్లో మహిళలు ఏంతో ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారని కృషి పట్టుదల ముందు వయసు అడ్డుకాదని ఈ విజయాన్ని అందుకోవటానికి ప్రోత్సహించి సహకరించిన ఆమె భర్త రాజు తమ ఇద్దరు పిల్లల సహకారం కూడా గర్వించదగినదని తెలిపారు. కణితి కృష్ణవేణి మాట్లాడుతూ ఆమెకు సహకరించిన కుటుంబ సభ్యులకు ఆమెకు సాధన ఇచ్చి ప్రోత్సహించిన కోచ్ కు ఇంతటి అభిమానంతో తనను సన్మానించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్పూర్తితో ఫిబ్రవరి నెలలో



కేరళ రాష్ట్రంలో జరగబోయే నేషనల్ అథ్లెటిక్స్ లో అవకాశం సంతోషంగా ఉందని, సాధన చేసి తప్పకుండా విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో బెల్లంకొండ రామరావు, బెల్లంకొండ వాసుదేవరావు, తాళ్లగొమ్మూరు మాజీ సర్పంచ్ కోయల పుల్లారావు, తాతా మదవీ లత, బేబీ, తేజవత్ మంగీలాల్, హెడ్ మాస్టర్ కోటేశ్వరరావు, వడ్లమూడి కుమారి, అంగన్వాడీ టీచర్ అనసూర్య, కోచ్ ధర్మారావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళ పరిరక్షణకు తగిన జాగ్రత్తలు అవసరం.

సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.

కళ్ళ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, శరత్ మాక్సివిజన్ ఆసుపత్రి వైద్య సిబ్బంది తెలిపినారు. శుక్రవారం సత్తుపల్లి లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఉచిత నేత్రవైద్య శిబిరాన్ని ఆసంఘ ప్రధాన కార్యదర్శి బద్రుద్దీన్ ప్రారంభించారు. అనంతరం కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన శిబిరాన్ని ఉద్దేశించి వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారిలో వృద్ధాప్యం, అనారోగ్య కారణాల వల్ల నేత్ర సమస్యలు ఎదురౌతాయనీ,ముఖ్యంగా షుగర్,బిపి,వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్న వారు ప్రతి ఆరునెలలకు ఒకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కేశవరెడ్డి,బద్రుద్దీన్ లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో వంద మందికి కంటి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఉచితంగా ఏర్పాటు చేసే వైద్య



శిపరాన్ని విశ్రాంతి ఉద్యోగులు సద్విని చేసుకోవాలని కోరారు. ఈ వైద్యశిబిరంలో ఆసుపత్రి సిబ్బంది విక్రమ్ సింగ్,బాషా,ప్రశాంత్,శ్రీకాంత్,విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, సీనియర్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, అద్దంకి వెంకటరత్నం, ప్రకాశరావు, సాంబశివరెడ్డి, రత్తయ్య,బాలశౌరి,సత్యనారాయణ రెడ్డి, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిరాల్లో సంక్రాంత్రి సంబురాలు

కొత్తగూడెం /జనవరి,10 ( ప్రజాజ్యోతి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ బోల్లోరిగూడెం, లక్ష్మీదేవిపల్లి ఇందిరానగర్, బూర్గంపహాడ్, భద్రాచలం సరస్వతి శిశుమందిరాలలో సంక్రాంత్రి పండుగను





పురస్కరించుకొని ఆడ పడచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ రంగవల్లిలా చరిత్రను, ఇంద్రధనుస్సు కిరణాల మహత్యాన్ని భోగి మంటల, రేగుపళ్ళ, మకరరేఖ విశిష్టతలను ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానాచార్యులు పాఠశాలల విద్యార్థులకు ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి పండుగ విశిష్టతలను వివరించారు. 3వ రోజు జరుపుకునే కనుమ పండుగకు నాగలి, దుక్కిల్లు, పంట పొలాల పల్లె జీవన తీరుతెన్నులను శిశుమందిర్ ల ఆచార్యులు వివరించారు. గొబ్బెమ్మల ఆట పాటలు, హిమనీ నదాల మంచు బిందువుల గడ్డి పూల అందచందాలను వివరించారు. కష్టపడి పండించిన పంట ఇంటికి చేరి ధాన్య లక్ష్ముల కటాక్షాన్ని కళ్ళతో చూస్తూ రైతు పొందే ఆనందాన్ని ఆచార్యులు వివరించారు. ప్రతీ ఇంటి వాకిళ్ళలో రంగవళ్ళుల, గొబ్బెమ్మల అలంకరణలతో ఇంటి ముందు ఆడిపాడే "హరిలో రంగ హరి కృష్ణార్పణం" అని శబ్ద తరంగాల హరిదాసు సవ్వడి ఎలా ఉంటుందో శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఆచార్యులు పండుగ సందర్భంగా హరిదాసుల సవ్వడి, గంగిరెద్దులను ఆడించే అలంకరణతో పాఠశాలల విద్యార్థులను ఆయా వేషధారణలో తీర్చిదిద్ది భద్రాద్రి జిల్లాలో ఉన్నటువంటి శ్రీ సరస్వతీ శిశు మందిరాల ప్రాంగణాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా సంతోష సంబురాలు జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా శ్రీ సరస్వతీ శిశు మందిరాల ఆచార్యులు సుజాత, స్రవంతి, నాగజ్యోతి, గీత, నాగ మల్లేశ్వరి, ఆచార్యులు పవిత్ర, ప్రసన్న, కల్పన, అనుష, రజిని, సాహిత్య, గణితశాస్త్ర అనుష, హైమావతి, రేవతి, స్పందన, పద్మ, నాగమణి పలువురు శిశుమందిర్ ఆచార్యులు ఆయా పాఠశాలల కార్యదర్శులు పాల్గొని, సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు.

## బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూమ్ భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హెచ్ . కోక్యా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత



ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

### ముక్కోటి ఏకాదశి సందర్భంగా మధిర రామాలయంలో పోటెత్తిన భక్తులు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర రామాలయంలో ఈ రోజున ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం ఐదు గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు భగవంతుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో, దేవాలయ సిబ్బంది అర్చకులు సౌకర్యాలు కలగ చేసినారని ఆలయ సిబ్బంది తెలిపారు.

## రాజకీయ బిక్ష పెట్టింది నాకు సత్తుపల్లి అభివృద్ధిలో ముందు ఉంచుతాను: మంత్రి తుమ్మల

సత్తుపల్లి జనవరి10 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ,జౌళి పరిశ్రమ, సహకార శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం పనులకు శంకుస్థాపన, కోఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను శుక్రవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా,ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఆయనఅన్నారు. మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు. బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు 1.20 కోట్లు రోడ్డు నిర్మాణ పనులకు, కాకర్లపల్లి గ్రామంలో బి.టి., సి.సి. రోడ్డు3 కోట్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ రు..23 లక్షల గోదాం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా కొత్తగూడెం పాల్వంచ ప్రాంతంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు, పిల్లలకు చదువు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని, వేంసూరు మండలం నేడు



పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు,నేడు పంటల మయం చేశామని తెలిపారు. నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని, ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సోసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు, గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు.రైతుల ముఖాలలో చిరునవ్వు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు, రైతు బంధు క్రింద 7600 కోట్లు అందించారని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలలో దాదాపు 10 వేల కోట్లు జమ చేయబోతున్నామని అన్నారు. రాబోయే పంట సీజన్ నుంచి రైతులకు పూర్తి స్థాయిలో పంట బీమా కల్పించేందుకు,చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం దాదాపు మొదటి సంవత్సరం 40 వేల కోట్లు ఖర్చు చేశామని, మార్చి లోపుల మరో 10 వేల కోట్లు రైతాంగ పథకాల కోసం ఖర్చు పెడతామని అన్నారు. అనంతరం వేంసూర్ రోడ్ లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు అదేవిధంగా మోడ్రన్ దోభి ఘాట్, సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోదాం కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామంలో బీటి రోడ్డు, సహకార సంఘం భవనం నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని, సహకార సంఘం ద్వారా రైతులు లబ్ది పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మన వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా రైతు గనుక, రైతుల కష్టనష్టాలు తెలుసుకొని దానికి అనుగుణంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారని అన్నారు.సన్న రకం వడ్లకు బోనస్ అందించడం వల్ల ప్రతి రైతుకు ఎకరానికి 10 నుంచి 15 వేల వరకు లాభం వచ్చిందని అన్నారు. రైతులు పండించే పంటకు బీమా కల్పించే దిశగా ప్రభుత్వం పూర్తి ప్రీమియం చెల్లిస్తూ పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు.పెండింగ్ లో ఉన్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారని, త్వరలో యాతాలకుంట వద్ద టన్నెల్ పూర్తి చేసుకుని సత్తుపల్లి, వేంసూరు మండలాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు అభివృద్ధి పనుల కోసం డి.ఎం.ఎఫ్.టి. నిధులు, రైతులకు ఉపయోగపడే చెక్ డాం, పొలాలకు వెళ్లే దారులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం సత్తుపల్లి మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,చెక్కులను మంత్రి ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు తుమ్మూరి శ్రీరాం ప్రసాద్, సొసైటీ సీఈఓ బరంపూడి వెంకటేశ్వరరావు, సిబ్బంది రాంబాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,మట్టా చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, గాదే చెన్నారావు, పువ్వాళ్ళ ఉమా,శివ వేణు,కార్యవర్గ సభ్యులు, గంధ్ర విజయ్ సారధి రెడ్డి,సత్తుపల్లి పట్టణ, మండలం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఓయాన్సీఎస్ స్కూల్ లో సైబర్ క్రైం పై అవగాహనా సదస్సు..

### హాజరైన సీఐ సత్యనారాయణ రెడ్డి , డీజీఎం రిజ్వానా

హన్మకొండ (ప్రజా జ్యోతి):
హన్మకొండ లో నారాయణ ఓ ఎన్ సి ఎస్ స్కూల్ లో శుక్రవారం సైబర్ క్రైమ్ పై అవగహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ అవగాహనా సదస్సు కు సీఐ






సత్యనారాయణ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సైబర్ క్రైం ఎలా జరుగుతుందో.. దానికి కారణాలు తెలిపారు. మొబైల్ లో ఆన్లైన్ ఆటల ఆడటం పట్ల జాగ్రత్త వహించాలన్నారు అంతేకాకుండా విద్యార్థులు, తల్లీతండ్రులు సైబర్ క్రైమ్ పై అవగాహనా పెంచుకోవాలన్నారు సైబర్ క్రైమ్ తో ఇబ్బందులు వస్తే వెంటనే అత్యవసర 1930 కు ఫోన్ చేయాలన్నారు,అనంతరం నారాయణ స్కూల్ డీజీఎం రిజ్వానా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహనా కల్గి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి అలేఖ్య, క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ ,ఏవో ఎండి ఆదిల్ అదేవిదంగా ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గున్నారు.

## నారాయణలో స్కూల్ లో ఘనంగా సంక్రాతి వేడుకలు

### ముఖ్య అతిధిగా పాల్గొన్న డిజిఎం రిజ్వానా

హన్మకొండ జనవరి 10:
జిల్లా లో నారాయణ ఓ ఎన్ సీ ఎస్ స్కూల్ లో శుక్రవారం ఘనంగా సంక్రాతి





పండుగ వేడుకలు జరిగినట్లు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ముఖ్యంగా సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత తెలిపారు,స్కూల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, అదేవిదంగా పిల్లలకు బోగి పండ్లు పంపిణి చేసారన్నారు, సంస్కృతిక కార్యక్రమాలు, నాటికాలు, ఆటపట కార్యక్రమలు నిర్వహించడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి అలేఖ్య, ఏవో ఎండి ఆదిల్, ఉపధ్యాయబృంద, తల్లితండ్రులు, విద్యార్థులు ఉన్నారు.

## డిస్కవరీ ఓక్స్ పబ్లిక్ స్కూల్ నుండి ఆర్డర్‌ను పొందిన బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్

ఖైరతాబాద్, జనవరి10(ప్రజాజ్యోతి)
అత్యాధునిక ఎఐటీ సొల్యూషన్స్‌ను అందించే ప్రముఖ ప్రొవైడర్ బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్, హైదరాబాద్‌లోని డిస్కవరీ ఓక్స్ పబ్లిక్ స్కూల్ నుండి తన ఉ

BLUE CLOUD SOFTECH
serving technology better

త్పత్తులు ఎడ్యుజెనీ, ఎమోటిఫిక్స్‌లను అమలు చేయడానికి ఆర్డర్‌ను అందుకున్నట్లు గర్వంగా ప్రకటించిందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మైలురాయి ప్రాజెక్టులో రూ.105లక్షల ఆర్డర్ విలువతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)-ఎనేబుల్డ్ ఎడ్యుటెక్ ఉత్పత్తి అయిన ఎడ్యుజెనీ, ఎమోటిఫిక్స్‌ను అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విజయం వినూత్నమైన పరివర్తనాత్మక పరిష్కారాలను అందించడంలో బిసిఎస్ నైపుణ్యాన్ని నొక్కి చెబుతుందని తెలిపారు. ఎడ్యుజెనీహ్‌అనేది ఎస్ఐ ఎనేబుల్డ్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఇది అనుకూలీకరించిన విద్యా అనుభవాలను సులభతరం చేయడానికి బోధకులు విద్యార్థుల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి రూపొందించబడింది అని తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్ అపరిమిత వీడియో కోర్సులు, ప్రత్యక్ష తరగతులు, టెక్స్ట్ కోర్సులు ప్రాజెక్ట్‌లను అందిస్తుందని చెప్పారు. ఇది గొప్ప విభిన్న విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుందని, ఎఐ ఆధారిత అభ్యాస మార్గాలు వ్యక్తిగత అభ్యాస శైలులు అవసరాలకు అనుగుణంగా ఉంటాయని చెప్పారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే



మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ప్రజాజ్యోతి ములుగు జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):
ప్రజాజ్యోతి దినపత్రిక ములుగు జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను



ప్రజాజ్యోతి ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎనగందుల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర కార్యాలయంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. టియుడబ్ల్యుజే(ఐజేయు) ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడిని కలిసి పలు సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన సందర్భంలో క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. పత్రికలు ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పత్రికలు విలువలను కాపాడుకుంటూ ప్రజల మన్ననలు పొందుతూ మనుగడ సాగించాలని అన్నారు.పత్రిక విలేకరులు పత్రికల విలువలను కాపాడుకుంటూ వృత్తిని కొనసాగించాలని తెలిపారు. ప్రతి విలేకరి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, అదేవిధంగా పత్రిక సంస్థలు విలేకరులపై ఒత్తిడి లేకుండా చూస్తూ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే(ఐజేయు) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల వాసు దేవ్,ఉపాధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్,సహాయ కార్యదర్శులు చుంచు రమేష్,చింతల సంపత్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఎనగందుల కొంరయ్య, దాదుల కమిటి చైర్మన్ జాలిగం శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు జినుకల ప్రభాకర్, గనపనేని చంద్రశేఖర్,ఎగ్గడి రవి,శ్రీరాం రాజుకుమార్, ముసుకు గోవర్ధన్,గోల్కొండ రాజు,కేతిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి ములుగు జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించిన టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):
ప్రజాజ్యోతి దినపత్రిక ములుగు జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రజాజ్యోతి ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎనగందుల శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర కార్యాలయంలో టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. టియుడబ్ల్యుజే(ఐజేయు) ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడిని కలిసి పలు సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన సందర్భంలో క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ మాట్లాడుతూ..ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. పత్రికలు ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పత్రికలు విలువలను కాపాడుకుంటూ ప్రజల మన్ననలు పొందుతూ మనుగడ సాగించాలని అన్నారు.పత్రిక విలేకరులు పత్రికల విలువలను కాపాడుకుంటూ వృత్తిని కొనసాగించాలని తెలిపారు. ప్రతి విలేకరి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, అదేవిధంగా పత్రిక సంస్థలు విలేకరులపై ఒత్తిడి లేకుండా చూస్తూ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే(ఐజేయు) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల వాసు దేవ్,ఉపాధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్,సహాయ కార్యదర్శులు



చుంచు రమేష్,చింతల సంపత్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఎనగందుల కొంరయ్య, దాదుల కమిటి చైర్మన్ జాలిగం శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు జినుకల ప్రభాకర్, గనపనేని చంద్రశేఖర్,ఎగ్గడి రవి,శ్రీరాం రాజుకుమార్, ముసుకు గోవర్ధన్,గోల్కొండ రాజు,కేతిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ... వారి సంక్షేమమే పోలీసుల లక్ష్యం..

### మేము ఉన్నాం మీకోసం అంటూ భరోసా కల్పిస్తూ అందరితో సహపంక్తి భోజనం చేసిన పోలీస్ అధికారులు

### మంచిర్యాల డీసీపీ ఐపిఎస్ ఏ. భాస్కర్

బెల్లంపల్లి, జనవరి 10(ప్రజాజ్యోతి)
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోణి నర్సాపూర్ (బెజ్జాల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసువారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో కమ్యూనిటీ





కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించి ఆదివాసీ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, నిత్య అవసర సరుకుల, వంట సామాగ్రి, చీరలు, దోతులు, లుంగీల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరైనారు. వారిని ప్రజలు వారి సంప్రదాయ డప్పు వాయిద్యాలతో సంప్రదాయం స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.... ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియొగం చేసుకోవాలన్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ హాస్టల్స్ కలవు అందులో చేర్పించి చదివించాలి. సెలువుల లో ఇంటికి వస్తే వారిని సెలవుల అనంతరం మళ్ళీ తిరిగి హాస్టల్ లకు తప్పక పంపించాలి అప్పుడే వారు మంచిగా చదువు కొని ఉద్యోగాలు సాధిస్తారు ఉన్నత స్థాయిలో ఉంటారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని, గిరిజనులకు ఎల్లవేళలా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు అందుబాటులో ఉండి వారికి ప్రతి విషయంలో తోడ్పాటును అందిస్తూ వారి ఉన్నతికి కృషిచేయాలని



సూచించారు. గిరిజనులను విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడడానికి పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుంది అని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ లబ్ధి కార్యక్రమాలను గిరిజనులకు చేర వేయడానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో సంసిద్ధంగా ఉందని అన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు కావున వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని వారు పోలీసులను సంప్రదించాలని సూచించారు . .ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలిసులకు తెలియచేయాలని అభివృద్ధివైపు అదివాసులు దృష్టిసారించాలని మారుమూల గ్రామాలను సందర్శించి ప్రజలకు మరింత చైతన్య పరచాలని తెలిపారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన గ్రామాల్లో పర్యటించాలని, స్థానిక సమస్యలను తెలుసుకోని, వెంటనే పరిష్కరించే మార్గాన్ని అన్వేషించాలని సూచించారు. ప్రజలకు కేవలం శాంతిభద్రతల సమస్య కాకుండా ఇతర సమస్యలున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యలు వివరించి నట్లయితే వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని ఇతర ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో సమస్యల పరిష్కారం కు కృషి చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, తాండూర్ సీఐ కుమార్ స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,ప్రజలు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం

వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలివస్తారు. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. భద్రాచలంలో సరిగ్గా ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధిసేవ నిర్వహించనున్నారు. ధర్మపురి నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.గోదావరిలో స్నానాలు ఆచరించిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. జంటనగరాల్లో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వెంకటేశ్వరాలయాలు, బంజారాహిల్స్ వేంకటేశ్వరాలయం, చిక్కడపల్లి, పెద్దమ్మగుడి, నానాక్‌రామ్ గూడ, ఓల్డ్ సిటీ రంగనాథ స్వామి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు చేసారు. వేకవ జామునుంచే ఆలయాలను దర్శించుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. చిలుకూరు ఆలయానికి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## ఐఐఎంసి కళాశాలలో డిజిటల్ ఆవిష్కరణలపై ముగిసిన జాతీయ సదస్సు

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
IIMC 2025 జనవరి 9 &10 తేదీల్లో నిర్వహించే కళలు, సామాజిక శాస్త్రాలు, పరిశోధన మరియు సాంకేతికతలో డిజిటల్ ఆవిష్కరణలపై రెండు రోజుల జాతీయ సదస్సును మొదటి రోజు దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. సదస్సును జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించారు. సదస్సు అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపల్ రఘువీర్ మాట్లాడుతూ ఈ సదస్సుకు 87 పరిశోధన వ్యాసాలు వచ్చాయని అవి అమెరికా ,లండన్ నుండి కూడా వచ్చాయని తెలియజేశారు. గౌరవ అతిధి పూర్ణచంద్రరావు గారు మాట్లాడుతూ మానవుడు చేసే ఆలోచనలే టెక్నాలజీ కంటే ఉత్తమమైనవని, మనిషి ఆలోచన చేస్తే ప్రతిదీ టెక్నాలజీగా మార్చవచ్చని చెప్పారు. గౌరవ అతిధి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ వి.విశ్వనాథం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సుకతతో ఆలోచనతో పరిశోధన చేసి విశ్లేషణతో పరిశోధన వ్యాసాలను రాసారని తెలియజేశారు




అనంతరం 87 వ్యాసాలతో కూడిన సంక్షిప్త పరిశోధనా వ్యాస సంపుటిని విడుదల చేశారు.ముందుగా పత్ర సమర్పకులకు జ్యూట్ బ్యాగుతో కూడిన విలువైన కిట్టును అందజేశారు. మొదటిరోజు రెండు సెషన్లుగా మొత్తం వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు వివిధ విభాగాలకు సంబంధించిన 38 పరిశోధన పత్రాలు సమర్పణ చేశారు. రెండో రోజు అంతర్జాలం ద్వారా 24 పత్ర సమర్పణలు చేశారు. మొదటి రోజు సదస్సుకు హాజరై పత్ర సమర్పణ చేసిన వారికి కళాశాల ప్రిన్సిపల్ ప్రశంసా పత్రాలను అందజేశారు.ముగింపు సమావేశంలో సదస్సు కన్వీనర్ కరుణశ్రీ ధన్యవాదాలు తెలియజేస్తూ విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి డా.కే .సువర్చల రాణి, డా. అశ్విని , రెండవ బహుమతి డా. డి సంజీవరావు, పి కృషి రెడ్డి భవన్స్ వివేకానంద సైన్స్ అండ్ కామర్స్ కళాశాల, మూడవ బహుమతి డా టి.పావని, మేరీ విజయ శ్రీ అలహరి వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, ఐదు ప్రోత్సాహక బహుమతులు డా. శోభారాణి, ప్రగతి మహా విద్యాలయం, అర్జున్ రావు రాజనాల అరోరా డిగ్రీ కళాశాల, అశ్విక, దీపిక ,హరిణి ,డా. కార్తీగ పూజ ఎం.ఓ.పి.కళాశాల చెన్నై, కాజల్ శర్మ, అర్జున్ ఐ ఐ ఎం సి కళాశాల గెలుచుకున్నారు. ఈ సదస్సుకు న్యాయ నిర్ణేతలుగా టి శ్రీనివాస్ ,శ్రీహరి ,ప్రశాంత్,విజయ్, దీపక్,ఇ. రామకృష్ణ, సి ఆర్ ఎల్ కళ్యాణి, సుష్మ వ్యవహరించారు. సదస్సుకు ఉమానంద్ ,శీతల్ కో కన్వీనర్లుగా,ఇతర అధ్యాపక బృందం సదస్సు విజయవంతం అవడంలో తోడ్పడ్డారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం

### కన్నుల పండువగా స్వామివారి కళ్యాణం

మల్కాజ్ గిరి(ప్రజాజ్యోతి):



ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం లో భాగంగా సుప్రభాత సేవతో మాలసేవ అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి. సుమారు 3000 మంది భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు



.కార్యక్రమానికి విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు. విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్థ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ ,జగదీశ్వర్ రావు%ఖు% ,మండలి రాధాకృష్ణ యాదవ్, విజయ్ కుమార్ దుర్గారాం తదితరులు పాల్గొన్నారు దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు

## సూర్యాపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మరొకరు చనిపోయారు. 16 మంది కూలీలకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. కూలీలు పనుల కోసం ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నేటి నుంచి సంక్రాంతి సెలవులు

సెలవులు ప్రకటించారు. 18వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఇక జూనియర్ కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు ె న ల వ ు ల ు ప్రకటించారు. 17న వ ు న ః ప్రా ర ం భ ం కానున్నాయి. సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా



తరగతులు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967